నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

శుక్రవారం | 22 నవంబర్ 2024 | www.navatelangana.com

నీళ్లు రాక రోడ్డెక్కిన మహిళలు

గంటసేపు ట్రాఫిక్ జాం
పోలీసులు నచ్చ చెప్పటంతో ధర్నాను విరమించిన మహిళలు
పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడమే కారణమన్న మహిళలు



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని బద్య్ర తాండ మహిళలు గురువారం మెదక్, జోగిపేట ప్రధాన రహదారిపై రోడ్డెక్కి ధర్నా చేశారు. పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా నీళ్ల సమస్య తీర్చకపోవడంతో మహిళలు రోడ్డుపై ధర్నాకు దిగారు. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడమే కారణమని మహిళలు అన్నారు. మహిళలు రోడ్డుపై ధర్నా చేయడంతో పోలీసులు కల్పించుకొని మహిళలను ధర్నా విరమింప చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా 10 కుటుంబాలకు నీళ్లు రావడం లేదన్నారు. వెంటనే ఆ కుటుంబాలకు నీళ్లు వచ్చేలా చేస్తానని తెలిపారు...................

నేడు బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం

సీపీఐఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి
సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

సంగారెడ్డిలో జనవరి 25 నుంచి 28 తేదిలలో జరుగబోయే సీపీఐఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య తెలిపారు. మమత హాస్పిటల్ వారి సౌజన్యంతో బొల్లారంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో 22వ తేది ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

128 గ్రాముల పాపిస్ట్రా మత్తుమందు స్వాధీనం

పంజాబ్ దాబాపై ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ మెరుపు దాడుల
ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం సిఐ వీనారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి 44 ప్రక్కన గల షేర్- ఏ -పంజాబ్ దాబాలో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం దాడులు చేసింది. ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం సిఐ వీణరెడ్డి, ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఆజం, కానిస్టేబుల్ గోపాల్, ఉమా దాడులు నిర్వహించి 128 గ్రాముల పాపిస్ట్రా మత్తుమందు పొడిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మత్తుమందును హెరాయిన్ తయారీకి వినియోగిస్తారని అధికారులు తెలిపారు. దాబాలో మేనేజర్‌గా పని చేస్తున్న రవీందర్ సింగ్ ఈ మత్తు మందును లారీ డ్రైవర్లకు క్లీనర్లకు ఇతరులకు విక్రయిస్తున్నాడని అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించామని సిఐ వీనారెడ్డి తెలిపారు. ఈ మత్తు మందును టీ, పాలలో లేదా నేరుగా కొద్దిపాటిగా తీసుకుంటే మత్తు వస్తుందన్నారు. ఈ మత్తు మందును విక్రయించడం, వినియోగించడం చట్ట విరుద్ధమని తెలిపారు. 128 గ్రాముల పాపిస్ట్రా మత్తుమందును స్వాధీనం చేసుకొని దాబా మేనేజర్ రవీందర్ సింగ్‌ను అదుపులోకి తీసుకొని, తదుపరి చర్యల కోసం ఎక్సైజ్ శాఖ రామాయంపేట సిఐటి కి అప్పగించినట్లు సీఐ వీనారెడ్డి తెలిపారు.

ఆందోళన బాటలో మిషన్ భగీరథ కార్మికులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఏడు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని మళ్లీ మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన బాట పట్టారు. రాఘవపూర్ మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ వద్ద జీతాలు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించారు. కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో కార్మికులకు జీతాలు రావడం లేదని ఆందోళన చేపట్టారు. న్యాల్‌కల్, ఝురాసంఘం, మండల గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాఘవపూర్ మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ వద్ద మిషన్ భగీరథ కార్మికులు సమ్మె చేపడుతూ రూ.18 వేల వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు గోపాల్ రెడ్డి బిచ్చన్న రాములు రాకేష్ కృష్ణ సురేష్ తెలియజేశారు .

వికలాంగులకు పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలి

ఎన్‌పిఆర్‌డి కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం వికాలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలని ఎన్‌పిఆర్ డి కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ డిమాండ్ చేశారు. ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కమిటీ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం కంసానిపల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాలు చేపడుతున్నామన్నారు. ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న మహిళా శక్తి క్యాంటీన్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమాదేవి, గ్రామ నాయకులు మహేష్, సత్యయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సమగ్ర కుటుంబ సర్వే నిర్వాహక బృందానికి సూచించారు. జిన్నారం మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యూమరైటర్లు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. తప్పులు లేకుండా వేగంగా సమగ్రమైన వివరాలతో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుటుంబ సర్వే ను పూర్తి చేయాలన్నారు. సర్వేకు వచ్చిన వారికి ప్రజలు పూర్తిస్థాయిలో వివరాల అందించాలన్నారు. సర్వే జరుగుతున్న తీరును ఇప్పటివరకు జరిగిన సర్వే వివరాలు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయడం లాంటి అంశాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆరా తీశారు. సర్వే క్రమంలో వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు సూపర్వైజర్లు అధికారులు నివృత్తి చేసి కచ్చితత్వంతో కూడిన సర్వే జరిగేలా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సమగ్ర కుటుంబ సర్వే నిర్వాహ బృందాలకు సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలకు సంబంధించి డాట ఎంట్రీ తీరును ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల తహసీల్దార్ భిక్షపతి , జిన్నారం ఏం పి డి ఓ అరుణారెడ్డి , మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, మండల సర్వేయర్ రామభద్రం ,వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

500 గ్రాముల ఎండు గంజాయి స్వాదీనం

నవతెలంగాణ-మునిపల్లి



మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల కంకోల్ డెక్కన్ టోల్ ప్లాజా టోల్ గేట్ ముందు 500 గ్రాముల ఎండు గంజాయి రవాణా చేస్తున్నా ముగ్గురు వ్యక్తులను మునిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహమ్మద్ హాజీ, మహమ్మద్ మెహరాజ్ అహ్మద్(ఇమ్రోసు), ఇల్లియాజ్ ఖాన్‌లు కారులో గంజాయిని తరలిస్తుండగా వారిని పట్టుకొని గంజాయిని స్వాదీపర్చుకున్నామని కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ విలేకరులకు తెలిపారు. నిందితులను పట్టుకున్న మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్‌ని , సిబ్బందిని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందించారని తెలిపారు.

నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలి

- శాంతిభద్రతతల పరిరక్షణలో పోలీస్‌ల సేవలు కీలకం
- శిక్షణ పూర్తి చేసుకున్న 224 మంది కానిస్టేబుల్స్
- వేడుకల్లో పాల్గొన్న విమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరీ, కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ రూపేష్





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నిజాయితీగా నిబద్ధతతో పనిచేసి, సమాజంలో పోలీస్ వ్యవస్థ ప్రతిష్టతను కాపాడాల్సిన బాధ్యత కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుల్స్‌పై ఉన్నదని విమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరీ అన్నారు. తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్న 5-జిల్లాలకు చెందిన ట్రైని పోలీస్ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్/దీక్షాంత్ పరేడ్‌ను గురువారం సంగారెడ్డి జిల్లాలోని చిద్రుప్ప పోలీసు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విమెన్ సేఫ్టీ వింగ్, డిఐజీ, రెమా రాజేశ్వరి ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ విశిష్ట అతిథిగా హాజరై ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పాసింగ్ అవుట్ దీక్షాంత్ పరేడ్‌కు ట్రైనీ కానిస్టేబుల్ బాలకృష్ణ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు శిక్షణను పూర్తి చేసుకున్న 224 ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్ అందరికీ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్ కవాతుతో సంగారెడ్డి ట్రైనింగ్ సెంటర్ నందు ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైందని, ఈ పరేడ్ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ శాఖ ఒక చక్కటి అవకాశం అని, మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 224 మంది అభ్యర్థులు ఇండోర్, ఔట్ డోర్ పరీక్షలలో పాస్ అవడం ద్వారా 100% రిసల్ట్ రావడానికి కృషి చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ ఐపియస్, డిటిసి ప్రిన్సిపాల్ ఎ.సంజీవ రావ్, శ్రీనివాస్ రావ్, వైస్ ప్రిన్సిపల్ రమేష్ డియస్పి ఇండోర్, ఔట్ డోర్ శిక్షకులకు అభినందనలు తెలిపారు. నిరంతర అభ్యాసంతోనే జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు కాబట్టి ఈ శిక్షణ కాలంలో నేర్చుకున్న విషయాలను నిరంతరం నెమరువేసుకుంటూ కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. 100% రిజల్ట్ తీసుకురావడంలో కృషి చేసిన ప్రిన్సిపాల్, టీచింగ్ స్టాఫ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 9 నెలల శిక్షణలో నేరుచుకున్న విషయాలు మీ విధి నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని ఎప్పటికీ మరిచిపోవద్దని సూచించారు. పోలీసింగ్ అనేది నిరంతర శిక్షణ ప్రక్రియ. ఒకరోజు నేర్చుకొని వదిలేసేదన్నారు. సమాజంలో జరిగే కొత్త కొత్త నేరాల ద్వారా మరిన్ని విషయాలు నేర్చుకుంటూ, అటువంటి నేరాలు మళ్ళీ జరుగకుండా అప్రమత్తతతో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో మీ వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిఐజి రెమా రాజేశ్వరి బహుమతులు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. 9-నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్న ట్రైనీ కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో విపత్కర పరిస్థితులలో పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు అందుకోవడం జరుగుతుందన్నారు. మహిళల భద్రతకు, ప్రజల ధన మాన ప్రాణ రక్షణలో పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎన్నోపండుగలు, ఉత్సవాలు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నామంటే అందుకు కారణం పోలీసు శాఖ అన్నారు. ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. సైబరాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిపియల్- అంబర్ పేట్, రాజన్న సిరిసిల్ల మొత్తం 5-జిల్లాలకు చెందిన 224 మంది స్టైఫెండరీ కాడెడ్ ట్రైనీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్స్ 9- నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం రిపోర్ట్ చేశారని తెలిపారు. వీరికి శిక్షణలో భాగంగా నూతన చట్టాలతో పాటు స్పెషల్, లోకల్ లాస్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ఇంటెలిజెన్స్, ఇంటర్నల్ సెక్యూరిటీ, పర్సనాలిటీ డెవలప్మెంట్ ఆర్మ్డ్, లాఠీ డ్రిల్ వంటివి నేర్పించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు, అలాంటి పోలీసు శాఖలో నేటి నుండి పూర్తి స్థాయి కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తూ.. మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ 9 నెలల ట్రైనింగ్ జీవితాంతం శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉండటానికి తోడ్పడుతుందని, రోజు వ్యాయామం చేస్తూ ఈ ఫిట్నెస్ ను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డిటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావ్, వైస్ ప్రిన్సిపల్ రమేష్ డియస్పి ఇండోర్, ఔట్ డోర్ శిక్షకులకు, ఎస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జిల్లా డియస్పిలు, ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐలు ట్రైనీ కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- కరపత్రం విడుదల చేసిన సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 25 నుంచి 28 తేదీ వరకు నిర్వహించనున్న సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ ఆయన గురువారం మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ప్రజా పోరాటాల సారథి, కార్మిక వర్గ పార్టీ, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐఎం అని అన్నారు. పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్నామని, ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం సీపీఐఎం అంకితభావంతో ఉద్యమిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న న్యాయ ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని దివాళ తీసిందన్నారు. విద్యా వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రజా హక్కులపై రాష్ట్రాల హక్కులపై, రాజ్యాంగంపై దాడి జరుగుతుందన్నారు. ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అదాని, అంబానీలాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో సింగూరు జలాలు సాగు త్రాగుకు ఇవ్వాలని, జిల్లా సమృద్ధి కోసం నిధులు కేటాయించాలని సీపీఐఎం పోరాటం చేసింద న్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకు సీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన పార్టీ సిపిఎం అని అన్నారు. అవినీతి అధిక ధరలు నిరుద్యోగంకు వ్యతిరేకంగా కార్మిక రైతాంగ హక్కుల కోసం కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐఎంకు ప్రజలందరూ ఆదరించి అండగా నిలబడాలని ఆయన కోరారు. ప్రజల తరపున నికరంగా నిలబడి నిస్వార్థంగా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు, మండల కార్యదర్శి శ్రీనివాస్, మల్లయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన ఆశా వర్కర్ల విస్తృత సమావేశంలో సాయిలు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 950 మంది ఆశ వర్కర్లు ఉన్నారని గుర్తు చేశారు. వీరంతా గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తున్నారని, గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా కేవలం రూ.9 వేల గౌరవ వేతనం తీసుకుంటున్నారన్నారు. వీరికి వచ్చే వేతనం సరిపోకపోవడంతో ఆశ వర్కర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఆశ వర్కర్లందరికీ ఫిక్స్ వేతనం కింద రూ.18 వేల ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో విధులు నిర్వహిస్తున్న సమయానికి ప్రభుత్వం నుంచి రావలసిన డబ్బులు రావడం లేదని, వీటి వలన సర్వేల పేరుతో వస్తున్న పథకాల్లో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారా అని ప్రశ్నించారు. కొంతమంది మెడికల్ ఆఫీసర్లు ఆశా వర్గాలను ఇబ్బందుల గురిచేస్తున్నారని ఆరోపించారు. వీరికి రావాల్సిన గౌరవ వేతనం ప్రతినెల 5వ తేదీలోపు చెల్లించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు అనేక హామీలు ఇచ్చిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారు ఇచ్చిన హామీలను విస్మరించే ఆలోచనలో ఉందన్నారు. భవిష్యత్తులో ఆశ వర్కర్లను ఐక్యం చేయడం కోసం బస్సు యాత్ర ఈ నెల 20వ తేది నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. భవిష్యత్తులో జరిగే అన్ని కార్యక్రమాలలో ఆశ వర్కర్లు పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, ఆశా వర్కర్లు హైమావతి, గీత, అంజమ్మ వైష్ణవి, లావణ్య వీరమని, నాగమణి తదితర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు
- కొల్లాపూర్‌లో సంప్రదాయ మత్స్యకారుల మహాసభలో నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ పట్టణం ఎస్ ఎమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సాంప్రదాయ మత్స్యకారుల 8వ మహాసభలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడీల శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పులతో, భారీ ర్యాలీతో నీలం మధుకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే చూసిన మత్స్యకారులను రేవంత్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు. ఆ దిశగానే చెరువుల సంరక్షణకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి హైడ్రాను ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనణతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరగడంతో చట్టసభల్లో మన వానిని వినిపించే అవకాశం లభించనుందన్నారు. ఇప్పటికే ముదిరాజులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని త్వరలో మన సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మన జాతిని గౌరవించి జాతి అభ్యున్నతి కోసం సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్ సోదరులంతా స్థానిక ఎన్నికల్లో సహకరించి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజని,మల్లికార్జున్, కొల్లాపూర్ మత్స్యశాఖ వైస్ చైర్మన్ సొప్పరి మల్లయ్య,సోపరి వెంకటస్వామి ,నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ వెంకటస్వామి,మల్లయ్య, మత్స్యశాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచేది ఎప్పుడు

- కొత్త పింక్షన్స్ ఎప్పుడు మంజూరు
- నవంబర్ 25న మెదక్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ ధర్నా
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య



నవతెలంగాణ-మెదక్ టౌన్

వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో అధ్యక్షులు చింతకింది ముత్యాలు అధ్యక్షతన మెదక్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యం.అడివయ్య మాట్లాడుతూ నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామన్నారు. డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్, ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6000లకు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.4000లకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారన్నారు. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25 వేలు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని తక్షణమే భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని, జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలన్నారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాల న్నారు. సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్ధరించాలని, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 25న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి స్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె యశోద, జిల్లా ఉపాధ్యక్షులు కె చంద్రం, టి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సంతోష్, కిష్టయ్య, జిల్లా నాయకులు రఘు, శివకుమార్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే విడుదల చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించా లన్నారు. ఈ ఉద్యోగుల సమస్యలు సుదీర్ఘకాలంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఉద్యోగ వ్యతిరేక వైఖరి అవలంబించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూ ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్యను నిర్దిష్టంగా పరిష్కారం చేయలేదన్నారు. 2వ పీఆర్సి, పెండింగ్ బిల్లులు, డీఏలు, 317 జీఓ సమస్యలు పరిష్కారం చేయట్లేదన్నారు. సీపీఎస్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు తీవ్ర నిరాశలో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఉద్యోగుల ఆశలను అడియాశలు చేశాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, సంక్షేమ పథకాలను సాకుగా చెబుతూ ఉద్యోగుల డిమాండ్లను పక్కన పెడుతుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సిలో అన్యాయం జరుగుతుందన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా నిర్ణయించాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనం అమలులో డీఏ, హెచ్ఆర్ఏ, తదితర అలవెన్స్ కూడా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విభాగాలలో ప్రతి శాఖలో వీరి సేవలు చాలా కీలకంగా ఉన్నాయన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం నాన్చివేత ధోరణి వీడనాడి, కమిటీల పేరున కాలయాపన చేయకుండా, ప్రభుత్వ ఉద్యోగుల కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ మల్లేశం, కోశాధికారి నర్సమ్మ, నాయకులు నాగరాజు, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ ఆదర్శం

- కమిషనర్ జ్యోతి రెడ్డి ఆలోచన అభినందనీయం
- ప్రజలంతా సహకరిస్తే మెరుగైన ప్రగతి
- మున్సిపల్ కమిషనర్ల బృందం పర్యటన



నవతెలంగాణ-అమీన్ పూర్

చెత్త సేకరణలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ అందరికీ ఆదర్శనీయమని మున్సిపల్ కమిషనర్ల బృందం వెల్లడించింది గురువారం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ జ్యోతి రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న వర్మీ కంపోస్టు తయారీ యూనిట్‌ను 12 మంది కమిషనర్ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కమిషనర్ల బృందం మాట్లాడుతూ మున్సిపాలిటీలో తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి ప్రజలకు అవగాహన కల్పించడం అనేది గొప్ప విషయం అన్నారు. అలా సేకరించిన తడి, పొడి చెత్త నుంచి సొంతంగా వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నిత్యం 30 నుంచి 40 టన్నుల చెత్తను సేకరిస్తున్నామన్నారు. ఇలా సేకరించిన చెత్తను హైదరాబాదులోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించడం మున్సిపాలిటీకి భారంగా మారిందన్నారు. దీనికి తోడు చెత్త తరలింపు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని చెప్పారు. ఈ క్రమంలో ప్రజల నుంచి చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి దాని నుంచి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలని అభిప్రాయానికి వచ్చినట్లు చెప్పారు. తయారీ యూనిట్ కు రూ .7లక్షలు వెచ్చించి స్వచ్ఛంద సంస్థ సహకారంతో వర్మి కంపోస్టు ఎరువులు తయారు చేస్తున్నామని వివరించారు. మున్సిపల్ పరిధిలోని కాలనీవాసులంతా తడి పొడి చెత్తను వేరు చేసి వేస్తే భవిష్యత్తులో చెత్త నుంచి మరింత లాభదాయకంగా వర్మి కంపోస్ట్ ఎరువును తయారు చేసేందుకు దోహదపడుతుందన్నారు. అందుకోసం మున్సిపల్ సిబ్బందితో పాటు కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

లగచర్ల గిరిజనులపై నిర్బంధం వెంటనే ఆపాలి

- తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం వినోద్ నాయక్



నవతెలంగాణ-కొండాపూర్

లగచర్ల గిరిజనులపై నిర్బంధం వెంటనే ఆపాలని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతుల కుటుంబాలను సందర్శించడానికి వెళ్లుతున్న గిరిజన సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి విడ నాడాలని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ పరిధిలో నిర్బంధించిన గిరిజన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని కోరారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 22 నవంబర్ 2024 | www.navatelangana.com

డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-జహీరాబాద్



- సీనియర్ సీవిల్ జడ్జి సూరి కృష్ణ: డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను దిగ్విజయం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సౌజన్యంతో జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ కోరారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు కక్షిదారులకు, బాధితులకు తెలియజెప్పి రాజీమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకొని, విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకునేలా కక్షిదారులకు, బాధితులకు ప్రోత్సాహించాల న్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. లోక్ అదాలత్‌పై ఎలాంటి సందేహాలున్నా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంలో న్యాయవాదులను సంప్రదించాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్స్, మీడియా

పార్టీ బలోపేతానికి బీఆర్ఎస్ అధిష్టానం స్కెచ్

- నష్ట నివారణను నిర్మూలించేందుకు పకడ్బందీ ప్రణాళిక....?
- రంగంలోకి ట్రబుల్ షూటర్.
- స్థానిక సంస్థల్లో సత్తా చాటేందుకు ప్రణాళిక
- పార్టీ వదిలి వెళ్ళిన వారితో చర్చలు జరుపుతున్నారన్న గుసగుసలు ..?
- జహీరాబాద్‌లో ఫార్మసిటీ ఉద్యమం
- కాంగ్రెస్ పార్టీలో మేల్కొన్న గ్రూపులతో తమకు అనవుగా మలుచుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఆలస్యంగానైనా బీఆర్ఎస్ అధిష్టానం జహీరాబాద్ నియోజకవర్గంలో నష్ట నివారణ చర్యలను చేపట్టేందుకు సిద్ధమయ్యారని తెలుస్తుంది. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టిక్కెట్టు కేటాయింపులో ఏకపక్షంగా వ్యవహరించిన అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేకంగా నియోజకవర్గంలోని చాలామంది కార్యకర్తలు వివిధ పార్టీల్లో చేరిన విషయం తెలిసిందే. ద్వితీయ సాయి నాయకులందరూ పార్టీని ఒకేసారి మూకుమ్మడిగా వదిలిపెట్టడంతో పార్లమెంట్ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా పొందలేకపోయారంటే పార్టీకి ఏ స్థాయిలో దెబ్బ తగిలిందో ఇట్టే తెలుస్తుంది. ఈ విషయమై జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావుతో, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లతో పార్టీ అధిష్టానం సమాలోచన జరిపినట్లు తెలుస్తుంది. పార్టీని బలోపేతం చేయాలి, పార్టీపై అలిగిన వారికి నచ్చజెప్పి మళ్లీ పార్టీ వైపు మళ్ళించుకునేందుకు చర్యలు చేపట్టాలని ఇందుకు పార్టీ అధిష్టానం చేయాల్సిన కార్యక్రమాలన్నీ చేసేందుకు సిద్ధంగా ఉందని సమాచారం. ఏ స్థాయి నాయకులతో పార్టీ అధిష్టానం మాట్లాడాలి, కిందిస్థాయి నాయకులను ఎవరు సంప్రదించాలి, గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందు కు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు ట్రబుల్ షూటర్ హరీష్ రావు సమక్షంలో ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తుంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ హోదాలను పొంది పదవులను పొంది పార్టీని వదిలిపెట్టి పోయిన వారిని సైతం సంప్రదించేందుకు కమిటీని ఏర్పాటు చేసి సంప్రదింపు కార్యక్రమాలను సైతం కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.

ఫార్మాసిటీ ఉద్యమం కలసి వచ్చే అంశం....

ఇప్పటికే జహీరాబాద్ నియోజకవర్గంలో నిమ్స్ ఏర్పాటుకు భూములను సేకరించిన విషయం తెలిసిందే. యూపీఏ 2 కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జహీరాబాద్ ప్రాంతానికి నిమ్జ్‌ను ప్రకటించారు. నాటి నుంచి నేటి వరకు నిమ్జ్ పరిస్థితి మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న చందంగా కొనసాగుతుంది. సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ భూముల సేకరణ మాత్రమే కొనసాగుతుంది. మరోవైపు నూతనంగా ఏర్పడ్డ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం న్యాల్కల్ మండలంలోని డప్పూరు ప్రాంతంలో 2000 ఎకరాల్లో ఫార్మసిటీ ఏర్పాటుకు భూములను సేకరించేందుకు కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఫార్మసిటీకి తాము భూములను ఇవ్వమని రైతులు చేస్తున్న పోరాటానికి నేరుగా మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మీ ఉద్యమానికి మేము అండగా ఉంటామని, రైతులు భయపడాల్సిన అవసరం లేదని అభయం ఇవ్వడంతో రైతులు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. ఈ అంశాన్ని కూడా పార్టీ అధిష్టానం తమకు బలంగానే ఉంటుందని భావిస్తుంది.

కాంగ్రెస్లో గ్రూపులో గ్రూపులు...

కాంగ్రెస్ పార్టీ మూడు గ్రూపులుగా చీలిపోవడంతో కార్యకర్తలు ఎవరి వద్దకు వెళ్లాలో తలలు బాదుకునే పరిస్థితి ఏర్పడింది. పార్లమెంట్ ఎన్నికల ముందు వివిధ పార్టీలకు చెందిన కీలక నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకునేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ నాటి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విశేష కృషిచేసి వివిధ పార్టీల నాయకులను తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. కానీ ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వారు విఫలమవుతున్నారన్న వార్తలు రావడంతో పార్టీ మూడు గ్రూపులుగా మారిపోవడంతో ఇక తమకేంటి ప్రాధాన్యత అంటూ పార్టీ కార్యక్రమాలకు అంటి ముట్టనట్లు పలువురు వ్యవహరిస్తున్నారు. పార్టీలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ఒక గ్రూప్, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ ఒక గ్రూప్, ఎంపీ సురేష్ షట్కార్ మరో గ్రూపుగా కొనసాగుతున్నారు. వీరు ముగ్గురు కూడా ఎవరికివారు జహీరాబాద్ లో కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి వద్దకు వెళ్లాలో కార్యకర్తలు తలలు బాదుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన బీఆర్ఎస్ అధిష్టానం తమ పార్టీని వదిలి వెళ్ళిన వారికి తిరిగి పార్టీలో చేర్పించుకునేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తుంది.

స్థానిక సంస్థల ఎన్నికలే ప్రామాణికంగా అడుగులు

త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలను జరుపనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో జహీరాబాద్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు, గ్రామ పంచాయతీ ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ తమ సత్తా చాటేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ట్రబుల్ షూటర్ తమ జాదును ఏ స్థాయికి విస్తరించి పార్టీని ఏ స్థాయికి బలపరుస్తారో... వివిధ పార్టీల నుంచి ఎంతమంది నాయకులు తిరిగి ఘర్ వాపసి చేరుతారు వేచి చూడాలి మరి.

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్ర ప్రకాష్



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండితుగా విధులు నిర్వహిస్తున్న చంద్ర ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గురువారం జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ జనరల్ సెక్రెటరీ రామ్ చందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరము శ్రమిస్తున్నందువల్లనే జిల్లా కార్యవర్గం తన సేవలను గుర్తించి మరింత పోరాటం చేసేందుకు అవకాశం కల్పించిన జిల్లా టీపీటీఎఫ్ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎస్ కంట్రిబ్యూటర్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సిని వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మండల మాల మహానాడు కమిటీ ఏకగ్రీవం



నవతెలంగాణ-వట్పల్లి

వట్పల్లి మండలం మాల మహానాడు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేశం అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు, మండల మాల మహానాడు అధ్యక్షుడిగా చంటి అనిల్ ఉపాధ్యక్షులు తలారి శ్రీను ప్రధాన కార్యదర్శులు నాగులపల్లి దండు జాన్,, వట్పల్లి బీగరి ప్రకాశం ప్రచార కార్యదర్శిగా దుద్యాల చక్రపాణి కోశాధికారిగా దేవునూర్ మాజీ ఎంపీటీసీ బూత్కూరు విట్టల్ ఉప కోశాధికారిగా పాలడుగు శివ శంకర్ సలహాదారులుగా గంగారం అంబదాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీ.పీసీసీ ప్రెసిడెంట్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి గురువారం నగరంలోని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థాగతంగా ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అంశాలను ఆయనకు వివరించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ.పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ, మండల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఝరాసంగం

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని చీలమామిడి గ్రామ శివారులో చోటు చేసుకుంది. దేవరంపల్లి గ్రామానికి చెందిన నసీర్ (42) రోడ్డు ప్రక్కన ఉన్న పొలంలోకి దప్పిక తీర్చుకునేందుకు వెళ్లాడు. అడవి పందుల రక్షణ కోసం అక్రమంగా పొలం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెకు అమర్చిన విద్యుత్ ఎర్తింగ్ వైర్ తగిలి నసీర్ మృతి చెందాడు. తన తండ్రి మృతికి కారణమైన వెంకట్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమారుడు ఆఫ్రోజ్ పోలీసులకు అందజేసిన ఫిర్యాదులో కోరారు.

వివాహ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నేత



నవతెలంగాణ-మనూర్

నాగల్‌గిద్ద మండలంలో ముక్తపూర్ గ్రామానికి చెందిన టి.ఝూరప్ప కుమారుడి వివాహ వేడుకల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు, పటేల్, జ్ఞానేశ్వర్, పుండ్లిక్, మార్యప్పా, సాయిలు, శివకాంత్ పటేల్, సోఫి రహిమాన్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశం వేడుకలో డీసీసీ నేత



నవతెలంగాణ-మనూర్

నాగల్ గిద్ద మండలం గ్రామంలో బసంత్ రావు పాటిల్ నూతన గృహప్రవేశ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు నాయకులు శ్రీకాంత్ చెర్మెన్ మనూర్, గుండెరావ్ పాటిల్, అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్‌లు, సంజీవ్ పటేల్, సంజీవ్ రెడ్డి, శర్నప్ప శేరికర్, నాయకులు, పాల్గొన్నారు.


ప్రజా పాలనపై కళా జాత



నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లో బసవేశ్వర విగ్రహం వద్ద గురువారం ప్రజా పాలనపై జిల్లా కలెక్టర్ పౌర సంబదాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులచే కళ జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట పాటలచే ప్రజలకు అర్థమయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 200యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 గ్యాస్ పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ,4.0ఫూచర్ సిటీ, మహిళలకు వడ్డీలేని రుణాలు,పై అంశలపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళజాత టీం లీడర్ శేఖర్ గౌడ్, కళకారులు మదన్ సింగ్, రాజు, ఆగమయ, సాయిలు, శశిప్రియా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మొగుడంపల్లి ఎఓగా హస్నోద్దిన్



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండల వ్యవసాయ అధికారిగా హస్నోద్దీన్ గురువారం బాధ్యత స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన వినోద్ కుమార్ ఏడీఏ కార్యాలయానికి బదిలీ కాగా నూతనంగా హస్నోద్దీన్ వచ్చారని ఏడీఏ బిక్షపతి తెలిపారు.

సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల కరపత్రం విడుదల
- సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డిలో జనవరి 25 నుంచి జరిగే సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ కోరారు. ప్రజా పోరాటాల సారథి, కార్మిక వర్గ పార్టీ, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుంచి 28 తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సందర్భంగా కరపతాత్రాన్ని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల తరఫున నిలబడి నిస్వార్థంగా పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐఎం అని అన్నారు. సిపీఐఎం జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ, ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్నదన్నారు. విద్యా, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుంది. సంగారెడ్డి జిల్లాలో సింగూరు జలాలు సాగు త్రాగు ఇవ్వాలని జిల్లా సమృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకు సీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన పార్టీ సీపీఐఎం అని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకై, అవినీతి అధిక ధరలు నిరుద్యోగంకు వ్యతిరేకంగా కార్మిక రైతాంగ హక్కుల కోసం కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్నది సీపీఐఎం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు నర్సింలు, భూషణం, ఎండి ఖయ్యూం, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు



నవతెలంగాణ-సంగారెడ్డి

పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన సంగారెడ్డి శాంతి నగర్ సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైన్స్ గణిత శాస్త్రాలను ఇష్టపడి చదవాలని వాటికి పట్టి పట్టకూడదని మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలని అదే ముందు ముందు మనకు ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినదన్నారు. ఈ సంవత్సరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి సుమారు 850 వరకు ఎక్స్‌బిట్స్ ప్రదర్శనకు వచ్చాయని ఇన్స్పైర్‌కు సంబంధించి 95 ఎగ్జిబిట్స్ వచ్చాయని తెలిపారు. ఇందులో అత్యుత్తమమైన 30 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శాంతి కుమారి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సభ్యుడు సుబ్రతో, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ భాస్కర్, స్థానిక సెయింట్ ఆంథోని విద్యాసంస్థల కరస్పాండెంట్ సాల్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కార మార్గాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలం హుగ్గెలి గ్రామంలో డీడీ కెవికే శాస్త్రవేత్తలు, మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాల విద్యార్థినిలు మమేకమై గ్రామీణ భాగస్వామ్యంతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు గత నెల రోజులుగా, అధికారుల, అంగన్‌వాడీ, పంచాయితీ సెక్రటరీ, ఏఈఓ గ్రామ పెద్దల సహకారంతో సేకరించిన సమాచారం ప్రకారం, గ్రామంల్లో ఉన్న వనరులు, వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను, చిత్ర పటాలు అనగా వెనూ డైగ్రామ్, పై చార్ట్, టైం లైన్, ట్రీ డైగ్రామ్, గ్రామం రూపు రేఖలు తెలియచేసేటువంటి చిత్రాలు గీసి రైతులకు క్లుప్తంగా వివరించి, రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. తర్వాత భూసారా పరీక్ష నిపుణులు ఈ.స్వామి ఆ గ్రామంలో ఉన్న మట్టి రకాలు, వాటి గుణగణాలు, మట్టి పరీక్ష ప్రాముఖ్యత, సేంద్రీయ ఎరువుల అవష్యాకత , తయారీ గురించి వివరించారు. పశు సంవర్ధక శాస్త్రవేత్త డా. కైలాష్ గ్రామంలో ఉన్న పశువులకు వచ్చే సమస్యలు, వాటి పరిష్కారాలు గురించి వివరించారు. తర్వాత డా,సాయి ప్రియాంక, శాస్త్రవేత్త విస్తరణ విభాగం వ్యవసాయంలో ఉండే సాంకేతికతను ఉపయోగించుకొని రైతులు అందరూ లాభసాటిగా వ్యవసాయం చేయాలని, ఇందులో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్, స్కూల్ హెడ్ మాస్టర్ యస్.సుగుణ, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థినిలు, రైతులు అంజన్న, హనుమన్న, పరుశురాం, వీరన్న, లక్ష్మి, గోపాల్, లక్ష్మయ్య, కేట్టయ్య, తులజారామ్, కేశన్న గ్రామ మిగతా గ్రామ రైతులు పాల్గొన్నారు.

కార్మికుల వేతన ఒప్పందం చారిత్రాత్మకం

- రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

కార్మిక సంఘం కృషి తోనే మెరుగైన వేతన ఒప్పందం సాధ్యపడిందని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం పారిశ్రామిక వాడలోని ఓస్లోహ్ కోగివర్ టర్న్ అవుట్ పరిశ్రమ కార్మికులకు రూ.11,900ల మెరుగైన వేతన ఒప్పందాన్ని అమలు చేశారు. ఈ మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి సమక్షంలో వేతన ఒప్పంద పత్రాలను అందజేశారు. అనంతరం వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ కార్మికులకు చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లేబర్ అధికారికి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మా గౌడ్, ముత్యాలరావు, సంతోష్, రంజన్, మల్లి, శ్రీనివాస్, పీ.కే సింగ్, సందీప్, కార్మికులు పాల్గొన్నారు.

క్రెడిట్ ఆసిస్ ఇండియా వారి సేవలు అభినందనీయం

- సిడిపిఓ అంజమ్మ



నవతెలంగాణ-జహీరాబాద్

క్రెడిట్స్ ఆసిస్ ఇండియా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని జహీరాబాద్ సీడీపీఓ అంజమ్మ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ అంగన్‌వాడీ కేంద్రానికి చిన్నారులకు కుర్చీలు, టేబుల్‌లు , కార్పెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ విధమైన సేవా కార్యక్రమాలతో ఎంతోమంది చిన్నారులు చదువుకుంటున్నటువంటి అంగన్‌వాడీ కేంద్రాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ ఆసీస్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సత్తిబాబు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ఏదో ఒక రంగంలో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అంగన్ వాడీ సిబ్బంది, నీరజ సంగీత తదితరులు పాల్గొన్నారు.

రంగోత్సవ్ ఆర్ట్స్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు



నవతెలంగాణ-జహీరాబాద్

రంగస్థలం ఆర్ట్స్ సంస్థ వారు నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించినట్లు ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముంబైకు చెందిన రంగోత్సవ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు ఆర్ట్స్ పోటీల్లో జహీరాబాద్‌కు చెందిన డాక్టర్ ఆర్ఎల్ఆర్ పాఠశాల విద్యార్థులు పలు బహుమతులు, పథకాలు సాధించారు. హ్యాండ్ రైటింగ్, కలరింగ్, మాస్క్ మేకింగ్, టాటూ, కార్టూన్, స్కెచ్చింగ్, గ్రీటింగ్ కార్డ్, క్యారికేచర్, ఫింగర్ తంబ్ పెయింటింగ్ అంశాలలో పోటీలు నిర్వహించగా తమ పాఠశాలకు చెందిన 134 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు, పథకాలు గెలుచుకున్నారని తెలిపారు. మొదటి బహుమతి అక్షయ సాహూ మూడవ తరగతి, మూడవ బహుమతి చిత్రపవార్ ఏడవ తరగతి, ఆరవ బహుమతి అక్షర సాహూ నాలుగవ తరగతి బహుమతులు గెలుపొందారు.6-ఆర్ట్ మెరిట్ అవార్డులతో పాటు 50-స్వర్ణ, 42- కాంస్య, 20-రజిత, 6- ఆర్ట్ పథకాలతో పాటు 15 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు కూడా గెల్చుకున్నారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సయ్యద్ అజీజ్, ఇంచార్జ్ శ్రీదేవి, రమేష్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాగల్ గిద్ద మండల పరిధిలోని కరాస్ గుత్తి గ్రామ పిహెచ్సి ఆసుపత్రిని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల గదులు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలిం చారు. అలాగే ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సరైన విధంగా విధులు నిర్వర్తిస్తున్నారా.. లేదా..? అని అడిగి తెలుసుకున్నారు.. తప్పనిసరిగా రిజిస్టర్ బుక్‌ను మెయింటెయిన్ చేయాలని చెప్పారు. అనంతరం రోగులకు సరైన వైద్యం, మాత్రలు ఇవ్వాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బందులు, సచిన్ పాటిల్, అంబ్రెష్, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు తదితరులు వున్నారు.

కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రావు



నవతెలంగాణ-మనోహరాబాద్

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల కోసం కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రావు సూచించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రావు సందర్శించారు. నేరుగా 10వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రంలోని పలు ప్రశ్నలు అడిగి సమాధానాన్ని రాబట్టారు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చక్కగా చెప్పడం వలన సంతోషాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలకు బాగా కష్ట పడి మంచి మార్కులు సంపాదించాలని, కొన్ని సూచనలు తెలియచేసారు. అదేవిధంగా కార్యాలయ సిబ్బంది, హాజరు రిజిస్టర్ తనికి చేసి ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శన మూర్తి, మండల విద్యాదికారి మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహానా సుల్తానా, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
శుక్రవారం | 22 నవంబర్ 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీఆర్డీఏ పిడి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డిఏ పిడి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. మండలంలోన సూరారం, వెంకట్రావుపల్లిలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని వెంటనే రైతులు తూకం వేయాలన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలకు రూ.500 లు బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులు వ్యాపారస్తుల బారిన పడకుండా కొనుగోలు సెంటర్లలోనే ధాన్యాన్ని తూకం చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మీనారాయణ తో పాటు సీసీలు, వివో, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలి

- జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య

నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలని మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మెదక్ పట్టణంలోని రామదాసు చౌరస్తాలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నారని ఆ కుటుంబాలు రోడ్డున పడినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. త్వరలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఒక అవకాశం ఎవరికి వచ్చిన అందుకు సిద్ధంగా ఉండి గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అందరికీ కమిటీ హాలు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ ప్రధాన కార్యదర్శి మల్లేశం, స్వరూపతో పాటు పలువురు బీసీ నాయకులు, పాల్గొన్నారు.

మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి సహచరుల అండ



నవతెలంగాణ-మనోహరాబాద్

తోటి ఉద్యోగి మృతి చెందడంతో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మృతి చెందిన సురేష్ కుటుంబానికి రూ.56వేలను అందజేసి ఉదారతను చాటుకున్నారు. మనోహరబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తూ గత రెండు నెలల క్రితం హార్ట్ ఎటాక్ రావడంతో అకాల మరణం చెందాడు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దీక్షిత్, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ధరణి ఆపరేటర్ జగన్ తోపాటు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన సుంచు శోభ రత్నయ్యల కుమార్తె విమల వివాహానికి లీల గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్‌కు కుటుంబ పరిస్థితులు చెప్పగా వెంటనే స్పందించి పుస్తె మట్టెలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, మాజీ వార్డు మెంబర్ సామ్య, శ్రీను నాయక్, సురేష్ నాయక్, సంతోష్ నాయక్ పాస్టర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో బొమ్మ శివమల్లు (48) కొద్ది రోజుల క్రితం చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. గురువారం లీలా గ్రూప్ అధినేత డాక్టర్ మోహన్ నాయక్ బాధిత కుటుంబా సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు, మాలావత్ భాస్కర్, నర్సింలు, ఎగొండ గౌరీ ఎల్లం, మల్లేశం, సత్తయ్య గౌడ్, షేర్ పల్లి యాదగిరి, గ్రామ ప్రజలు పాలొన్నారు.

ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు నేడు పంపిణీ చేయనున్నారు. మండలంలోని మడూర్, మాందాపూర్, కొరివిపల్లి, సూరారం, చందంపేట, గ వ్వలపల్లి తదితర గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఒక లక్ష నూట పదహారు రూపాయల చొప్పునకళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ మన్నన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ముగ్గురుని రిమాండ్ చేసిన పోలీసులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో గత 15 రోజుల క్రితం భూమి తగాదా విషయంలో అన్నదమ్ములు కొట్టుకున్న విషయంలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బత్తుల శ్రీ రాములును, బత్తుల అర్జునుని, ఆరుగురుకొట్టడం జరిగిందని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని గడ్డం ప్రవీణ్, గడ్డం నరసింహులు, బత్తుల వెంకటేష్‌లను, రిమాండ్‌కు పంపిచామని, మిగతా ముగ్గురిని త్వరలోనే రిమాండ్‌కు పంపుతామన్నారు.

షార్ట్ సర్క్యూట్ ఇంట్లోని వస్తువుల దగ్ధం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

షార్ట్ సర్క్యూట్‌లో ఇంట్లోని బట్టలు బియ్యం ఇతర వస్తువులు కాలిపోయిన ఘటన మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం రాజాపూర్ గ్రామానికి చెందిన కుంట యాదమ్మ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ ద్వారా దుస్తులు, బియ్యం ఇతర నిత్యవసర సరుకులు దగ్ధమై బూడిదయ్యాయని తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ మన్నన్ పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలోని టీ మాందా పూర్ తాండకు చెందిన ధరావత్ రుక్మిణికి గురువారం రూ.30 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు కృషితో బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల, రవి నాయక్, రాంజి, సుమన్, నరేష్, శేఖర్, విలాస్, మదన్, అరుణ్, తదితర నాయకులు పాల్గొన్నారు,

పాఠశాలను సందర్శించిన ఏంఈఓ



నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల నూతన మండల విద్యాధికారిగా భాద్యతలు స్వీకరించిన నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ గురువారం నర్సంపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మురళీ పాఠశాల విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి పలు సలహాలు, సూచనలు చేసారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ ఏంఈఓ సూచనలు తప్పక పాటిస్తామని, విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత ఆధ్వర్యంలో ఏంఈఓను శాలువాతో సన్మానించారు.

ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేందుకు నిత్యం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండలం జక్కపల్లి బ్రాహ్మణపల్లి గ్రామాలలో అవగాహన సారధి కళాకారులు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పాలన జిల్లా కలెక్టర్ సమాచార శాఖ పరు సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయోత్సవాలలో భాగంగా నర్సాపూర్ మండలం జక్కపల్లి బ్రాహ్మణపల్లి గ్రామంలో కళాకారులు ప్రదర్శన ర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా నేటి వరకు ప్రజలకు ప్రభుత్వం అందించిన, సంక్షేమ పథకాలను వాటి అవశ్యకతను తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో అవగాహన కల్పిస్తు న్నామన్నారు. ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి పాల్గొన్నారు

పండిన ప్రతి గింజను కొంటాం

- రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు
- ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని రైతులు పండిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మనోహరాబాద్ మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రతి ఒక్కరూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నట్లు ఆయన పేర్కొంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సన్నధాన్యానికి బోనస్ రూ.500 లు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని వారి అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీని రెండు లక్షల వరకు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులు ఎవరు ఆందోళన చందవద్దని పండిన ప్రతి గింజలు కొని మద్దతు ధరతో రైతులను ఆదుకుంటుందని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రైతులు పాల్గొన్నారు.

గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదు...

- బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్
- గిరిజనలపై పెట్టిన కేసు వెంటనే ఎత్తివేయాలి



నవతెలంగాణ-టేక్మాల్

గిరిజన ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి భూములను బలవంతంగా లాక్కుంటురని మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ మండిపడ్డారు. గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఫార్మా కంపెనీల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం కోసం యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. లగచర్ల గిరిజన రైతుల భూములు లాక్కుంటున్నారు. జైలులో బాధిత రైతులు లగచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లగచేర్లా సందర్శించేందుకు బయలుదేరుతున్న గిరిజన నాయకులకు ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. రైతుల పక్షాన గిరిజన నాయకులు పోరాటం చేస్తుందని వారి కుటుంబాలను కూడా కలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నేనావత్‌చ్, చంద్రశేఖర్, రెడ్యానాయక్ రాజు నాయక్, టేక్మాల్ మండల్ విద్యార్థి అధ్యక్షుడు సురేష్ నాయక్, సుభాష్ నాయక్, బంజారా నాయకులు పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

- మాల మహానాడు సంఘం నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో స్థానిక అంబేడ్కర్, జాగ్జీవన్ రామ్‌ల విగ్రహాల వద్ద మాలల మహా పాదయాత్రక సంబంధించిన కరపత్రాన్ని మాల మహానాడు నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో మహా పాదయాత్ర 25 నవంబర్ 2024న తూప్రాన్ పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. కావున తూప్రాన్ మండలంలోని మాలలు, మాల ఉప కులాలు పెద్దఎత్తున పాల్గొని స్వాగతం పలకాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్యలింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్రుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్, దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్రుల రామ్ ప్రసాద్, ఎర్రుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి రూ 10 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ వార్త కు స్పందన

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీలో లింగం ఇంట్లో కరుణాకర్ దంపతులు అద్దెకు ఉంటున్నా రు. గత వారం రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ కారణంగా గృహోపకరణాలు సర్టిఫికెట్లు, బంగారు తదితర వస్తువులు దగ్ధమ య్యాయి. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల రూపా యలు నష్టం వాటిల్లిందని, కుటుంబ రోడ్డున పడిందని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని 'నవతెలంగాణ'లో వార్త ప్రచురించింది. దీంతో స్పందించిన బొల్లారం బీజేపీ అధ్యక్షులు కే జే ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, తన స్నేహితుడు చౌదరితో కలిసి రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తన వంతు సహాయం అందిచానని ఒకరికొకరు సహాయ పడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన తమకు ఆర్థికంగా సహాయం అందించినందుకు బాధితులు కజేఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జిన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఐకేపీ ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించడం స్టాక్ వివరాలు తదితరు అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సంబంధిత అంశాలపై వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, తహసీల్దార్ బిక్షపతి, ఐకేపీ ఎపీఎం నరేందర్ అధికారులను నిర్వాహకులను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహణ తీరుతెన్నులపై కలెక్టర్ ఆరా తీశారు.

సమస్యలు విన్నవించిన రైతులు....

ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి కొందరు రైతులు నిర్వాహకులు తరుగు నిబంధనలకు మించి తీసుకుంటున్నారు అంటూ విన్నవించారు. కాగా నిబంధనలకు అనుకూలంగా జాలి ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే పద్ధతిని పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బిక్షపతి, వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, నరేందర్, డీపీఎం జయశ్రీ, జిల్లా పౌరసరఫరాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

మండల బీజేపీ నాయకుడు మన్నె యాదగిరి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం యాదగిరి నివాసంలో దశ దినకర్మ కార్యక్రమం నిర్వహించగా తెలంగాణ జన సమితి జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్ పాల్గొని చిత్ర పటానికి నివాళులు అర్పించారు. స్వర్గస్తులైన యాదగిరి తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. పట్టణ కేంద్రానికి చెందిన ఘనపురం సిద్ధిరాం రెడ్డి దశ దినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నూతన సీసీ రోడ్డు, హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన నర్సారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప ఆలయం వద్ద నూతనంగా సీసీ రోడ్డు పనులను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్డిఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. అంతకుముందు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్‌లు అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు నాయకులను శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలోని అయ్యప్ప దేవాలయం ముందు భాగంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప ఆలయం ముందు హైమాస్ట్ లైట్లను మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ స్విచ్ ఆన్ చేసి హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, శ్రీశైలం బాణాపురం రాజు, చింత రవీందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గడప దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులపల్లి వెంకటరెడ్డి, బజారు విశ్వరాజ్, నేత మహేందర్ రెడ్డి, ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షులు డాక్టర్ అప్సర్, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, బొల్లు నాగులు, షరీఫ్, దుర్గం నగేష్, కొత్త పల్లి నర్సింగ్ రావు, గుర్రం రాములు, అయ్యప్ప ఆలయ కమిటీ గురు స్వాములు చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి, బజారు రూపేష్ గురుస్వామి, తిమ్మాపురం నరసింహులు గురుస్వామి, కమ్మరి రాజు, అయ్యప్ప మాలదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

- విజేతలకు బహుమతులు ప్రధానం
- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య



నవతెలంగాణ-వెల్దుర్తి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. మూఢనమ్మకాలను విడనాడాలని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం సాధించిన అభివృద్ధిని దేశ పురోగతిని వివరించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం నుంచి విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. జెడ్పీహెచ్ఎస్ మంగళపర్తి విద్యార్థులు కూడా విజేతలుగా నిలవడం గర్వకారణమని ఆ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందర్, కామేశ్వరరావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు రాములు, విజయ భాస్కర్ రెడ్డి, చార్లెస్, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందర్, కామేశ్వరరావు, పాల్గొన్నారు.

రంగోత్సవంలో సత్తా చాటిన లక్డారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



నవతెలంగాణ-పటాన్ చెరు

రంగోత్సవంలో లక్డారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటి అవార్డులను కైవసం చేసుకున్నారు.సెప్టెంబర్ నెలలో ముంబైకి చెందిన రంగోత్సవ్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో 100 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 26 మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ మాట్లాడుతూ స్థాయిలో విద్యార్థులు గెలుపొంది అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో భాగంగానే ప్రిన్సిపాల్ జయకృష్ణకు కాంట్రిబ్యూషన్ ఆర్ట్ ఎడ్యుకేషన్ అవార్డు, ఆర్ట్ టీచర్ గుండు శివకుమార్‌కి కళా విభూషణ్ అవార్డు, ఆరవ తరగతి శ్రావణి విద్యార్థికి మెరిట్ మెమొంటో, 8 మందికి బంగారు పథకాలు 8 మందికి సిల్వర్ పథకాలు 8 మందికి బ్రోంచి పథకాలు కైవసం చేసుకున్నారు. ఇందులో గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కోలాజ్ మేకింగ్, తంబు ప్రింటింగ్, కలరింగ్, కార్టూన్ మేకింగ్, హ్యాండ్ రైటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అవార్డులు పొందిన విద్యార్థులను టీచర్లను పాఠశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి



నవతెలంగాణ-ఝరాసంగం

ఆడపిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేసిన, ప్రోత్సహించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్యవివాహాల నివారణ, బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు వివిధ రూపాలలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ టీచర్లకు ప్రాజెక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో అంజమ్మ డి హెచ్ ఈ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల, సూపర్ వేజర్స్ అనితా కుమారి,రాధమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రతిభ కనబరిచిన జిల్లా సమ్మెర్స్

- రాష్ట్రస్థాయి ఈతల పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్విమ్మింగ్ పూల్‌లో 35వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ సబ్ జూనియర్స్, జూనియర్స్ బాల బాలికలకు జిల్లా స్థాయి ఈతల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, డి వై ఎస్ ఓ కాసిం బేగ్‌లు ప్రారంభించారు. మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్, అలియా ఫాతిమా, నిషిత బాల్జీ, రితిక, సాహితీ,అబ్దుల్ నజీర్, మహమ్మద్ హుజేర్, వినీత్, విన్సెంట్, మనస్విని రెడ్డి, అనికా సింగ్, రోషిత్ మోక్షా, ఆద్మియా వైష్విక్ అద్విక ఆఫ్నాన్, తక్షిత్, వంశీ రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ నెలలో భూపాలపల్లిలో జరిగే 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని పిడి స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ సిబ్బంది చేవాన్ పవన్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా గ్రంథాలయములో వారోత్సవాల ముగింపు వేడుకలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర సమక్షంలో ఈ వేడుకలను నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు లింగా గౌడ్, అంజయ్యలు బహుమతులను అందజేశారు. మొత్తం బహుమతులు 60 మందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, ప్రశాంత్ కుమార్, శోభారాని, సిబ్బంది వర లక్ష్మి, సావిత్రి, మంజుల, కృష్ణమూర్తి జిల్లాలోని అన్ని మండలాల లైబ్రేరియన్ లు పాల్గొన్నారు.

నూతన సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి ని బొల్లారంలోని మా అంబే సేవా సమితి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీనానాథ్, లఖన్, పండిత్ తదితరులున్నారు.

పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ గురువారం పర్యటించారు. 13వ వార్డులో పారిశుద్ధ్య పనులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుల హాజరు తీసుకున్న అనంతరం వెంటనే వార్డుల్లోకి వెళ్లి పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్‌ని ఆదేశించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేసి తగలపెట్టవద్దని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక్బాల్ మటన్ షాప్‌లో మేక మాంసం పై స్లాటర్ హౌజ్ లోని మున్సిపల్ ముద్ర లేకపోవడం గమనించి వెంటనే దుకాణం యజమాని పిలిచి మేకలను కేవలం ఇరుకోడ్ వద్దగల స్లాటర్ లో మాత్రమే వధించి, అక్కడి డాక్టర్లచే మున్సిపల్ ముద్రను వేయించుకొని మాంసం విక్రయించాలని ఆదేశించారు. మున్సిపల్ ముద్ర లేనందుకుగాను, ప్లాస్టిక్ కవర్లను వాడినందుకుగాను రూ.500 జరిమానా విధించారు. ఫుట్ పాత్ పై సామాగ్రిని పెట్టడం గమనించి వెంటనే వాటిని తొలగింప చేశారు. ఫుట్ పాత్ లను కేవలం పాదాచారుల కొరకు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం 21 వార్డులోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విటోబా, అధికారులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో శ్రీవాణి విద్యార్థులకు మొదటి బహుమతి



నవతెలంగాణ- సిద్దిపేట

జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో కె.కావ్య ఎన్ .అనురుద్ రెడ్డి , జి. మునిరాజ్ లు ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పట్టణంలోని భారత్ నగర్ లోని శ్రీవాణి స్కూల్ పాఠశాల డైరెక్టర్ సత్యం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలో పాల్గొనుటకు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటో అందించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకులను సందర్శించిన సీఐ



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ పట్టణంలోని బ్యాంకు మేనేజర్లు సీసీ కెమెరాలు అన్నిగా పటిష్టం చేయాలని గజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఉన్న అన్ని బ్యాంకులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో ఉన్న అన్ని బ్యాంక్ మేనేజర్స్‌తో బ్యాంకుల పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల క్రితం ఎస్బీఐ బ్యాంకులో జరిగిన దోపిడీ గురించి వివరిస్తూ బ్యాంకులో ఉండవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల గురించి, లాకర్స్ సేఫ్టీ, పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంక్‌కు వచ్చే ప్రజలకు ఎలా లావాదేవుల్లో తీసుకొచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే ఏ వ్యక్తి అయినా ఎక్కువ అమౌంట్ తీసుకొస్తే వారిని జాగ్రత్తగా, సేఫ్టీ ఉండేలా సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాలలో 100 శాతం హాజరు నమోదు కలిగిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.3500 విలువ గల రేంజర్ సైకిల్, ద్వితీయ బహుమతిగా క్యారం బోర్డును అందజేశారు. అలాగే గ్రామంలోని నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు జింకల పర్వతాలు యాదవ్, ఉపాధ్యక్షుడు గర్నెపల్లి చంద్రం, కార్యదర్శి అప్పల బాబు, కోశాధికారి మేడమైన కుమార్, సలహాదారు పోరెడ్డి అనిల్, సభ్యులు జింకల మోహన్, పోలో జు రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కిషన్, ఉపాధ్యాయులు దొం గల ఐల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

నవతెలంగాణ-గజ్వేల్

24వ తేదీన సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారిణీల ఎంపిక ఉంటుందని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నేతి చిన్న సంతోష్ కుమార్, కుంటనోళ్ళ శివ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి 26 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు క్యాంప్ నిర్వహించి శిక్షణ ఇవ్వటం జరిగుతుంది. డిసెంబర్ 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు లాల్ బహదూర్ స్టేడియం గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారిణీలు ఒరిస్సాలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. ఇందుకు కావలసిన సమాచారం కొరకు 72879 69953, 93923 87157 సంప్రదించాలని తెలిపారు.


ప్రజావాణి అర్జి మేరకు విచారణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామంలో ఈ నెల 4న ఉప్పల మంగమ్మ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన ప్రజావాణి అర్జి మేరకు డీఎల్పీఓ మల్లిఖార్జున్ గురువారం విచారణ చేపట్టారు. గతంలోనే ఈ ఇల్లు అమ్మారని రెడ్డి సంఘం నాయకులు విచారణ కు వచ్చిన అధికారులకు తెలియజేశారని సమాచారం. ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ తదితరులు హాజరైనారు.

గీతా కార్మికుడి పై తేనెటీగల దాడి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గీతా కార్మికుడు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడి పై తేనెటీగలు దాడి చేసిన ఘటన గురువారం అక్బర్పేట-భూంపల్లి మండలంలో చోటు చేసుకుంది. అక్బర్పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాల మల్లేశం గౌడ్ వృత్తిరీత్యా గీతా కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఈత చెట్ల వద్దకు వెళుతున్న క్రమంలో ఉదయం ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడం జరిగిందన్నారు. వెంటనే అప్రమత్తమై అక్కడి నుంచి ఆయన పరుగులు తీసినప్పటికీ తేనెటీగలు విపరీతంగా దాడి చేయడంతో స్థానికులు వెంటనే సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

ఆర్డీఓ అలసత్వంపై చర్యలు చేపట్టాలి

- ఉప ముఖ్యమంత్రికి రాసూరి మల్లికార్జున్ ఫిర్యాదు



నవతెలంగాణ-బెజ్జంకి

బెజ్జంకి శివారులో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమి నెలకొన్న సమస్యను పరిష్కరిం చడంలో హుస్నాబాద్ ఆర్డీఓ అలస త్వంపై చట్టప రమైన చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేసినట్టు గురువారం ఆర్పీఐ రాష్ట్ర ప్రచార చైర్మెన్ రాసూరి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీలను లబ్ధిదారులకు అందించాలని విజ్ఞప్తి చేసినట్టు రాసూరి మల్లికార్జున్ పేర్కొన్నారు.

బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం




నవతెలంగాణ-కోహెడ

మండలంలోని నారాయణపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను గురువారం ఎంఈవో పద్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు కె.లింగారెడ్డి, సిహెచ్.శాలిని, పీ. అనిల్, పీ.రాజమౌళిలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ ఉద్యోగులు బదిలీపై వెళ్ళడం సర్వసాధారణమని ఉద్యోగరీత్యా మంచిపేరు సంపాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ స్కూల్ చైర్మెన్ లెంకల సంధ్య - రమేష్, ఉపాధ్యాయులు రవికుమార్, నరేష్, సాయికుమార్, హరిప్రసాద్, గ్రామస్థులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి




నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎన్నికలకు ముందు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు అన్ని రకాల సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారాలు మోపుతున్నారని, పెంచిన ధరలను తగ్గించాలని, ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అక్బర్ పేట-భూంపల్లి మండల ఆ పార్టీ ప్రథమ మహాసభలు మండల నాయకులు లింగంపేట ఎల్లయ్య, గజ్జెల్లి విజయ, శాతరాసి శ్రీనివాస్‌ల అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని, పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పెట్రోల్ ధరలు పెరగడంతో నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఈ మధ్యకాలంలో మంచి నూనె పప్పులు, ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిగడ్డ, కూరగాయలు నిత్యావసర వస్తువుల ధరలు అధికమయ్యాయని సామాన్యుడు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ప్రజా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మండలంలోని గ్రామాల సమస్యలపై పార్టీ ప్రజలను ఐక్యంచేసి పోరాటాలు నిర్వహిస్తామని పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. గ్రామంలో విపరీతంగా కోతులు ఉండడంతో రైతుల పంటలను పాడు చేస్తున్నాయని, గ్రామంలో కూరగాయలు పండించే పరిస్థితి లేదని కోతుల వల్ల నిత్యవసర వస్తువుల్లో భాగమైన కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రభుత్వం వెంటనే ఈ కోతుల భారి నుండి రైతుల పంటలు కాపాడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రానున్న కాలంలో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఈ ఉద్యమాలకు ప్రజలు అండదండలు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటి సభ్యులు చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన, జలిగాం శిరీష, ఇదారి క్రాంతి, కాముని మంజులత, విజయ, సుజాత పాల్గొన్నారు

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా




నవతెలంగాణ-నంగునూరు

మహిళలను గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదగాలనేదే ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా అన్నారు. గురువారం మండల కేంద్రమైన నంగునూరులోని సాయి బాలాజీ ఫంక్షన్ హల్ లో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేసిన మహిళ సంఘాలకు 6 కోట్ల చెక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అనేక రకాల యూనిట్స్ ఏర్పాటు చేసుకోవచ్చునని, వ్యక్తిగత రుణాలతో పాటు గ్రూప్ రుణాలను పొంది ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పారు. ఈ పథకం ద్వారా గరిష్టంగా రూ.50 లక్షల వరకు వ్యక్తిగత రుణం పొందవచ్చునని అలాగే ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ సభ్యులతో ఏర్పడిన గ్రూప్ కు రూ.10 కోట్ల వరకు రుణాలను పొందవచ్చునని తెలిపారు. 35 శాతం సబ్సిడీతో వ్యక్తిగతంగా పొందిన రుణానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు, అలాగే గ్రూప్ వారిగా పొందిన రుణానికి గరిష్టంగా రూ.3 కోట్ల వరకు సబ్సిడీ వర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. పీఎం ఎఫ్ఎంఈ పథకం ద్వారా ఇద్దరికి సాంక్షన్ లెటర్స్ అందజేయడం జరిగిందన్నారు మండలంలో వివిధ రకాల ఎంటర్ ప్రైజెస్ ల ఏర్పాటు కోసమై లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూబీఐ రీజినల్ మేనజర్ వికాస్, ఎల్ఎం హరిబాబు, బ్యాంక్ మేనేజర్ అనిల్, నాయకులు దేవులపల్లి యాదగిరి, చక్రపాణి, ఐకేపీ ఏపీఎం మహిపాల్, సీసీలు లింగం, సాయిలు, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, బాలకిషన్, ఆయా గ్రామాల వీఓఏలు పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి


- జిల్లా సంఘం డైరెక్టర్ పెండ్యాల ఐలయ్య



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మత్స్యకారుల సమస్యల పరిష్కరించి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పెండ్యాల ఐలయ్య అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి చేర్చాలని తెలిపారు. సంఘాలకు భవన నిర్మాణాలకు స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలన్నారు. హుస్నాబాద్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే కల్తీ లేని ఆహారం చేపలు మాత్రమే అన్నారు. అట్టి కల్తీ లేని ఆహారాన్ని తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు అందించేది ఒక మత్స్యకారులు మాత్రమే అని అన్నారు. అలాంటి మత్స్యకారులకు ప్రభుత్వాలు ఏం చేస్తలేవని అన్నారు. 50 ఏండ్ల ప్రతి మత్స్యకారునికి పెన్షన్ ఇవ్వాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసినందున రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతారం ఎఫ్‌సీఎస్ చైర్మెన్ సున్నపు రమేష్ చైర్మెన్ పిట్టల బాలయ్య, ముదిరాజ్, గీకురు సంపత్, చైర్మెన్ పెసరు రాజయ్య ముదిరాజ్, బోడ శంకర్ ముదిరాజ్, హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులు జనవేని శ్రీనివాస్ రాగుల శ్రీనివాస్ ముదిరాజ్, పోతారం ఎస్ కార్యదర్శి మెడబోయినఆంజనేయులు ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల యూత్ నాయకులు భాషవేణి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిల ప్రతిభ





నవతెలంగాణ-సిద్దిపేట

కొండపాక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ పోటీలు జరుగగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎన్నికైనారని ప్రధానోపాధ్యాయులు నీల కంటి మనోహర్, పిడి సుజాత తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ సీనియర్ బాలికల విభాగంలో కే. పూజిత, జి. హారిక, జె.పూజ, ఎల్. శృతి, పి ఉమామహేశ్వరి, జి.కృష్ణవేణిలు బంగారు పతకాలను సాధించి రాష్ట్రస్థాయికి ఎన్నికైనారని తెలిపారు. సీనియర్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో సైనా, అశ్విక, బుష్రా ఫాతిమా, సోఫియా, అనూష, రేఖ, జ్యోతి, అనూష లు సిల్వర్ మెడల్స్ ను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల సరస్వతి, కోట ప్రభు, శ్రీనివాస్ గౌడ్, పద్మావతి, అంజిరెడ్డి, మల్లయ్య, తదితరులు విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-కొండపాక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీల్లో సిరిసినగండ్ల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దవిఠల్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉప్పలయ్య తెలిపారు. సిరసనగండ్ల పాఠశాలకు చెందిన మహేష్, రేవంత్, అనిల్ ప్రథమ స్థానం లభించగా సోహెల్, నిఖిల్, వినీలాలకు ద్వితీయ స్థానం లభించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారని ఎంఈఓ బి సత్త య్య, పిడి రాజకుమార్ తెలిపారు. జూనియర్ విభాగంలో భాను నితీష్ ఖలీద్, ఎండి ముస్తక్ అరుణ్ శివానిలు ప్రతిభ కనపరచాలని తెలిపారు. వారిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.


జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు మర్కుక్ విద్యార్థులు



నవతెలంగాణ-మర్కుక్: 2024 ఏడాది మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ,చెకు ముకి పోటీలను మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్‌లో తెలంగాణ జన విజ్ఞాన వేదిక, మర్కుక్ మండల విద్యాధికారి ఎ. వెంకట రాములు ,ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించారు. ఆంగ్ల మాధ్యమం పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానంలో జిల్లాకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి విద్యార్థులు, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట విద్యార్థులు, గురుకుల పాఠశాల విభాగంలో కేజీబీవీ మర్కుక్ విద్యార్థినులు జిల్లాకు ఎంపికయ్యారు. ఈ సంద ర్భంగా విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జన విజ్ఞాన వేదిక, కన్వీనర్ వై.చిన్న బ్రహ్మయ్య, మర్కుక్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయు రాలు భూజా త , పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరావు, పాములపర్తి పాఠశాల ఉపాధ్యాయులు ఫణీంద్రుడు, శ్రీనివాస్, మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయులు పద్మా రెడ్డి, బుచ్చయ్య, కేజీబీవీ ఉపాధ్యాయురాలు మంజుల, విద్యార్థులు, తదితరులున్నారు.

విద్యారంగ బకాయిల విడుదల్లో నిర్లక్ష్యం

- కళాశాలలు బంద్ చేసినా సీఎం స్పందించకపోవడం దారుణం
- ప్రజా విజయోత్సవాలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకు లేవా..?
- ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్



నవతెలంగాణ-చేర్యాల

విద్యారంగ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ విమర్శించారు. పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, ఫీజు బకాయిల విడుదల లేక రాష్ట్రంలో కళాశాలలు బంద్ చేసినా ప్రభుత్వం స్పందించకుండా మౌనంగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రజా విజయోత్సవాలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకు లేవా అని ప్రశ్నించారు. ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఏ విధమైన ఇబ్బందులు పడుతున్నారో అదేవిధంగా ప్రయివేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో కళాశాలల నిర్వహణ చేయలేమని, దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజులు నిరవధిక బంద్ చేస్తే వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం దారుణమన్నారు. నేటి నుండి తిరిగి డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బంద్ నిర్వహించడం పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుందన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిల పట్ల నిర్లక్ష్యాన్ని విడాలని సీఎం ఆనాడు ప్రతిపక్ష హెూదాలో ఫీజు బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని చెప్పారని, నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం నిర్లక్ష్యం సరికాదని ప్రభుత్వం వెంటనే విద్యార్థులు చదువులను వారి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల శిరీష, ఎద్దు కార్తీక్, పోతుగంటి సాయికిరణ్, రమేష్, రాజు, స్వప్న, అంజలి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ మండల నూతన కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వ పథకాల్లో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని, వికలాంగులకు ఉపయోగపడే పరికరాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రూ.6వేలకు అమలు చేయాలని కోరారు. వికలాంగులకు కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. వికలాంగులకు ఎలాంటి నిబంధన లేకుండా నడవలేని వారందరికీ ట్రై సైకిల్స్, చార్జింగ్ వాహనాలు, చెవిటి వారికి వినికిడి పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న కలెక్టరేట్ ఎదుట జరిగే దర్నాకు అందరు పాల్గొనాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. కుకునూరునల్లి మండల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) నూతన కమిటి ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా అమ్ముల బాలనర్సయ్య,అధ్యక్షులుగా తన్నీరు సాయిలు, ఉపాధ్యక్షులుగా మేకల కనకయ్య, గణేశ్, యం.డి.బీబిపాషా, కార్యదర్శిగా కోరే శ్రీనివాసు, సహాయకార్యదర్శులుగా కానుగంటి రాజు, బొల్లిపల్లి బాలలక్ష్మి,రాములు, కోశాధికారిగా ఎడ్ల వెంకటేశ్, కమిటీ సభ్యులు నవీన్, దీలిఫ్, సత్తయ్య, సాయవ్వ కృష్ణవేణి, సత్యనారాయణ, నరేష్ ఎన్నకైనారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో సెక్యూరిటీ తప్పనిసరి

- హుస్నాబాద్ ఏసీపీ సతీష్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ప్రతి బ్యాంకులో సెక్యూరిటీ తప్పకుండా ఏర్పాటు చేసుకుని భద్రత ప్రమాణాలు పాటించాలని హుస్నాబాద్ ఏసీపీ సతీష్ బ్యాంక్ అధికారులకు సూచించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ఎస్బీఐ, ఇతర బ్యాంకులను ఆయన, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ సందర్శించారు. బ్యాంకుల యొక్క సేఫ్, సెక్యూరిటీ పై బ్యాంకు మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ మాట్లాడుతూ బ్యాంకులో సీసీ కెమెరాలు పెట్టుకొని ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు, సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రణీత్ కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఈ నెల 24న టీజీయూఈఈయూ, సీఐటీయూ అనుబంధ సంస్థ గజ్వేల్ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ గుంటుపల్లి సధాకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి, కిషన్, భాను, కరుణాకర్, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక.

గజ్వేల్ నూతన సెక్షన్ కమిటీని నియమించింది. ఇందులో అధ్యక్షులుగా శ్రీరంగం, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నరసింహులు, బిక్షపతి, సహకార దర్శిగా మహేష్ రెడ్డి, చంద్రం, వెంకటస్వామి, ప్రజ్ఞాపూర్ నూతన సెక్షన్ కమిటీ అధ్యక్షుడుగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా సాజిద్ పాష, కోశాధికారిగా ఎల్లం, ఉపాధ్యక్షులుగా రాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ రవి, సహాయ కార్యదర్శిగా మోహన్ ఎన్నుకున్నారు..

కుమారుడిని కోల్పోవడం బాధాకరం

- సామాజిక న్యాయం, సాధికారిక కేంద్రమంత్రి రాందాస్ అథే వాలే



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్,

నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి ప్రభుదాసు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ ఆర్గనైజర్, తెలంగాణ ఇన్చార్జి కుమారుడు కొంపల్లి సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్‌పీఐ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సామాజిక న్యాయం, సాధికారిక కేంద్రమంత్రి రాందాస్ అథే వాలే గురువారం సాగర్ కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు బైకులు ఢీకొని సాగర్ 22 ఏండ్లకే మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు.ప్రభుదాస్ ఆర్‌పీఐ పార్టీకి క్రియాశీలక నాయకులని అన్నారు. దళితుల కోసం పనిచేసే లక్ష్యంతో కలిగిన ఆర్పీఐ పార్టీ అన్నారు. ప్రభుదాస్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ తెలంగాణ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు రవి కుమార్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు రోజారాణి, ఉపాధ్యక్షురాలు స్నేహలత, ఆర్పీఐ తెలంగాణ, ఆంధ్ర ఇన్చార్జి నాగేశ్వర్ రావు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు ఎంఎ ఖాదర్, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీఓ శ్రీనివాసరావు, ఆర్ఐ అర్జున్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి

-సీపీ.డాక్టర్ బి. అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ విధినిర్వహణలో గుండెనొప్పితో మరణించిన యాదగిరి కుటుంబ సభ్యులకు గురువారం సీపీ ఆఫీస్‌లో పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా రూ.8 లక్షల చెక్కును సీపీ అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రత పథకం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాసటగా నిలుస్తుందన్నారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ అలీషా నిమ్మల, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె రవీందర్ రెడ్డి, యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

-మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేసిన నాగపురి కిరణ్ కుమార్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెండు మండలాల ప్రజలు హుస్నాబాద్‌కు, మిగతా రెండు మండలాల ప్రజలు సిద్దిపేటకు అలాగే వ్యవసాయ సంబంధించి గజ్వేల్‌కు వెళ్ళాల్సి వస్తుందని కిరణ్ కుమార్ మంత్రికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇటీవలే కోర్టు ఏర్పాటుతో పాటు సిబ్బందిని కేటాయించారని, నాలుగు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. మంత్రి స్పందించి చేర్యాల రెవిన్యూ ఏర్పాటును పరిశీలిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

తడి పొడి చెత్త వేరువేరుగా ఇవ్వండి

-కమిషనర్ గోల్కొండ నర్సయ్య

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్‌లో తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కమిషనర్ గోల్కొండ నరసయ్య సూచించారు. గురువారం మున్సిపల్‌లోని డంపు యార్డును పరిశీలించి సిబ్బందికి పలు సూచన సలహాలు ఇచ్చారు. పారిశుద్ధ్యంలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ స్వచ్ఛ ఆటో డ్రైవర్‌లకు, సిబ్బందికి సేకరించే సమయంలో ఇంటి వద్దనే తడి పొడి వేరు చేసి తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపల్‌లో హానికర చెత్తను వేరుచేసి స్వచ్ఛ వాహనాలకు ఇవ్వడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, పాల్గొన్నారు.

మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు


-చేర్యాల సీఐ ఎల్.శ్రీను

నవతెలంగాణ-చేర్యాల



మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామ శివారులో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని గురువారం ఎస్ఐ పి. నీరేష్, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి సీఐ సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి సమీక్షించారు. అనంతరం సీఐ శ్రీను మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహన దారులకు సూచించారు. అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారుల సమన్వయంతో థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్జాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్, వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట/ సిద్దిపేటఅర్బన్

సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధులన్నారు. గురువారం సిద్దిపేట డివిజన్ కమిటీ సమావేశం కరుణాకర్ అధ్యక్షతన సీఐటీయూ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతు జనవరి 4 ,5 తేదీల్లో రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో జరగబోతున్నాయి. ఈ మహాసభల్లో కార్మికుల ఉద్యోగుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. కాబట్టి కార్మికులు ఈ రాష్ట్ర మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగేందర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు నాయకులు సుధాకర్, శ్రీను, రామ్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ , రామస్వామి , రాజనర్సింహారెడ్డి, కర్ణాకర్ , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేరస్తులకు రూ.15 వేలు జరిమాన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన నలుగురు నేరస్తులకు హుస్నాబాద్ న్యాయమూర్తి కృష్ణతేజ్ కేసు పూర్వపరాలు పరిశీలించి రూ.15 వేలు జరిమాన విధించినట్లు ఎస్ఐ క్రిష్టారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశీలనలో కీలక పాత్ర పోషించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగరాజు, కోర్టు కానిస్టేబుల్ సంపత్ కుమార్‌ను అభినందిస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

-దౌల్తాబాద్ వ్యవసాయ అధికారి సాయికిరణ్

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు

నవతెలంగాణ-రాయపోల్



రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని దళారులు నమ్మి మోసపోవద్దని దౌల్తాబాద్ వ్యవసా య శాఖ అధికారి సాయికిరణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. గోనె సంచులు, సకాలంలో ధాన్యం తరలించడానికి లారీలు, ధాన్యం తూకం వేయడానికి కాంటలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్న రకం వడ్లకు క్వింటాలకు రూ.500 బోనస్ కూడా చెల్లించడం జరుగుతుందన్నారు. కాబట్టి రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాబు రాజు, సీఏ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాకటి ఆంజనేయులు, గ్రామ రైతులు కురుమ మధు, గడ్డం రాజు, నీరుడి బిక్షపతి, తలారి నర్సయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాన్ని గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందురు ఎల్లన్న, కండె సుధాకర్‌ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఏడు మండలాల్లో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ముల్కనూర్, కొత్తకొండ, అక్కన్నపేట మీదుగా కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మీదుగా కొనసాగుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బహుజన సిద్ధాంతపరులు, అంబేద్కర్ వాదులు, విద్యార్థి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భారత రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ యాత్ర ప్రారంభించామని ఇట్టి కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేక రమేష్, నాయకులు వేల్పుల వెంకటస్వామి, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద మల్లేష్, డాక్టర్ వేల్పుల శంకర్, నాయకులు చిట్యాల సుమన్, వేల్పుల శ్యాంసుందర్, చిట్యాల సంపత్, గుడికందుల మహేష్, వేల్పుల రాజయ్య, పాల్గొన్నారు.



సానబడితేనే..వజ్రం ప్రకాశిస్తుంది

- విద్యార్థుల క్రీడా దుస్తుల పంపిణిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- తోటపల్లి ఆరోగ్య కేంద్రంలో అదనపు గదికి శంకుస్థాపన

నవతెలంగాణ-బెజ్జంకి



సానబడితేనే వజ్రం ప్రకాశిస్తుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దితేనే సమాజానికి సేవ చేస్తారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని దాచారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఒడిదోడులకు ఎదుర్కొని బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. చదువు ఉద్యోగాల కోసం కాకుండా సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తింపును తీసుకువచ్చేల కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కష్టపడితేనే విజయాలు వరిస్తాయని, ఇష్టంతో కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు తోటపల్లి ఆరోగ్య కేంద్రంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, ఎంపీడీఓ ప్రవీన్, ఎంపీఓ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు రంగోని రాజు, బైర సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హజరయ్యారు.

సీపీఐ(ఎం) ప్రత్యామ్నాయ విధానాలే దేశానికి దిక్సూచి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి


నవతెలంగాణ-కొమురవెల్లి



దేశంలో సీపీఐ(ఎం) ఆచరించే ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలే దేశానికి దిక్సూచి అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తిరెడ్డి అన్నారు. గురువారం పార్టీ మండల కమిటీ సమావేశం బద్దిపడగ కృష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తిరెడ్డి మాట్లాడుతూ గత మూడేండ్ల నుంచి జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను డిసెంబర్ 01, 02 తేదీల్లో గజ్వేల్ పట్టణంలో జరిగే పార్టీ సిద్దిపేట జిల్లా మహాసభల్లో చర్చించనున్నారని తెలిపారు. జిల్లాలో కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ అనేక పోరాటలు నిర్వహించిందని గుర్తు చేశారు. భూమిలేని పేదలకు భూములు ఇవ్వాలని వివిధ ప్రాజెక్టుల్లో భూములు, రైతులకు ప్రత్యామ్నాయం చూపెట్టాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, అనేక పోరాటలు పార్టీ నిర్వహించిందని అన్నారు .కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రపంచీకరణ సరళీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు మహాసభలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 1న జరిగే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారనీ, ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలను జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, మండల కమిటీ సభ్యులు బోడిగం వరలక్ష్మి, ఉల్లంపలి సాయిలు, తాడూరు మల్లేశం, భక్కేల్లి బాలకిషన్, దాసరి చక్రపాణి ,నీశ బిక్షపతి, తడకపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు కష్టాలు

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు పెరిగాయని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్ ఆరోపించారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ జలదోపిడీ జరుగుతున్నా, నోరు మూసుకున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న తెలంగాణ పోరాట యోధుడు కేసీఆర్ అని కితాబిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటలు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు ఇచ్చారన్నారు. నేడు జనరేటర్ కొనడానికి రైతులు బారులు తీరాల్సిన పరిస్థితి దపారించిందన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి రాగానే ఇస్తానన్న ఆరు గ్యారంటీలు రైతుబంధు రూ.15 వేలు, అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500 బోనస్ ఇస్తానని, ప్రస్తుతం సన్న వడ్లకే ఇస్తామని మాట మార్చడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ హామీలు అడిగితే కేసీఆర్‌నూ బొంద పెట్టాలని, రుణమాఫీ అడిగితే బెదిరిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ని బొంద పెట్టాలని పిలుపుని చ్చారు. కేసీఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడని చెప్పిందే అమలు చేసి చూపించా డన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెడుతున్నారని పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే అక్రమ కేసులు పెడుతున్నరన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయని వీటినే ప్రజల్లోకి విసత్రృతంగా తీసుకెళ్లాలన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

నవతెలంగాణ-కొండపాక



మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. కొండపాక మండలం వెలికట్ట శివారులోని శ్రీ కృప ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు గురువారం మత్తు పదార్థాలపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలతో ఆరోగ్యం చెడిపోతుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన వాడిన నేరమని తెలిపారు.పిల్లలు కష్టపడి చదువుకోవాలని సూచించారు తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మంజునాథ్ , ప్రొఫెసర్ డాక్టర్ గణేష్ కుమార్ తదితరులు మాట్లాడారు

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు న్యాయం చేస్తాం

- అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు న్యాయం చేస్తామని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. ముంపు గ్రామస్తులైన మామిడియాల గ్రామస్తులు గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి జిల్లా ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ సాగర్ నిర్మాణానికి సహకరించిన మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణానికి మా భూములు మా ఇల్లులు తీసుకొని మాకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలో భూములు, పిల్లలు కోల్పోయిన వారికి ప్యాకేజీలు ఇవ్వకుండా వారి పార్టీకి సపోర్ట్ చేసిన వారికి ప్యాకేజీలు ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా మాకు రావలసిన ప్యాకేజీలను ఇప్పించాలని అన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అప్పటి ఆర్డీఓ విజయేందర్ రెడ్డిలు గ్రామ నాయకులకు సపోర్ట్ చేసి వారు ఎవరి పేరు చెప్తే వారికి ప్యాకేజీలు ఇప్పించారని అన్నారు. ఇప్పటికే ప్యాకేజీలు రాక చాలామంది చనిపోయారని, ఇక మేము కూడా చనిపోయే పరిస్థితి ఉందని తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్హులమైన మాకు ప్యాకేజీలు ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ మీకు న్యాయంగా రావాల్సిన ప్యాకేజీని త్వరలోనే ప్రభుత్వ నుంచి ఇప్పిస్తానని, జిల్లా కలెక్టర్‌తో చర్చించి ముంపు గ్రామ సమస్యల పరిష్కరిస్తామని అన్నారు.

వికాలాంగులకు రూ.6 వేల పింఛన్ అమలు చేయాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్


నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న వికలాంగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, వెంటనే వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట వికాలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి సీపీఐ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో నేటికీ వికాలాంగుల రూ. 6 వేల ఫించన్ మంజూరి చేయకుండా జాప్యం చేయడం వల్ల వికాలాంగులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదని విమర్శించారు. వికాలాంగులకు డిసెంబర్ నెల నుంచి కొత్త ఫించన్ మంజూరి చేసి వికాలాంగులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, సీపీఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, వికాలాంగుల సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాజేశ్వరి, పెండ్యాల సమ్మయ్య, కనగండ్ల వెంకటలక్ష్మి, మ్యాక తిరుపతి పాల్గొన్నారు.

ముదిరాజులు ఐక్యంగా ఉండాలి

నవతెలంగాణ-వర్గల్



బీసీలలో అత్యధికంగా జనాభాలో ముదిరాజు ఉన్నారన్నారని, ముదిరాజ్ అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని, ముదిరాజ్లు ఐక్యంగా ఉండి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల అధ్యక్షుడు శ్రీరామ్ నర్సింహులు ముదిరాజ్ అన్నారు. వర్గల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ముదిరాజ్ జెండా పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ-డీ గ్రూప్ నుంచి ఏ లోకి మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తలారి భిక్షపతి, దేవగానిక నాగరాజు, నర్సింహులు,ఉప్పరి లక్ష్మణ్, నిరుడి నాగరాజు పాల్గొన్నారు

జోరుగా ఇంటింటి సర్వే

నవతెలంగాణ-అక్కన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణన, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే నవంబర్ 9 నుంచి విజయవంతంగా మండలంలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామ వడ్డెర కాలనీలో ఇంటింటి సర్వే జోరుగా కొనసాగుతోంది. ఆ కాలనీలో జనగామ ఎంపీపీఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందిగా కుటుంబ వివరాలను సేకరిస్తూ సమగ్రంగా నమోదు ఎన్యూమరేటర్లు చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్ కార్డు, భూమి ఉంటే పట్టా వివరాలు తెలిజేస్తూ సహకరిస్తున్నారన్నారు. ఇప్పటీ వరకు కుటుంబ సర్వే 70 శాతం పూర్తయిందని తెలియజేశారు. మిగిలిన శాతం సర్వేను సకాలంలో పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని మర్కుక్, పాము లపర్తి, ఎర్రవల్లి, తదితర గ్రామాల్లో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు జెండా ఎగరవేశా రు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, ముదిరాజ్ మహాసభ మండల నాయకులు లింగ సత్యనారాయణ ముదిరాజ్, చింతకాయల కిషన్ ముదిరాజ్ , రెడ్డమైన భాను ముదిరాజ్, ఉన్నారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుల నిర్వహణ











నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులు పాఠశాల దశలోనే శాస్త్రీయ వైఖరులు, దృక్పథాన్ని అలవర్చుకోవాలని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి విడుదల చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో జేవీవీ మండల కార్యదర్శి బి.బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యాధికారి రచ్చ కిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం, చదవడం వరకే పరిమితమై ఉన్నారని, ఆచరణలో సైన్స్ ఉపయోగాలను గుర్తిస్తేనే శాస్త్రీయ దృక్పథానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. సమాజంలోని నిజాలు, వాస్తవాలు గ్రహించడం ద్వారానే శాస్త్రీయ దృక్పథం అలవాటవుతుందన్నారు. జేవీవీ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల మండలంలో సుమారు 2వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి విజేతలకు విద్యాశాఖ అధికారి మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్జున్ పట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు పి.కొండల్ రెడ్డి, జేవీవీ మండల బాధ్యులు చందా శ్రీకాంత్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రవీందర్, వేణుగోపాల్, సుధాకర్, పురుషోత్తం, కోటేష్, సంతోష్, దేవేందర్ రెడ్డి, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా దూల్మిట్ట మండల స్థాయి చెక్కుముకి టాలెంట్ టెస్టు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేసినట్లు ఎంఈఓ మీనాంజనేయులు గురువారం విలేకరులకు తెలిపారు. దూల్మిట్ట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూఢనమ్మకాలపై గత కొన్ని ఏళ్లుగా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ టాలెంట్ టెస్టులో దూల్మిట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.వైష్ణవి, టి.రమ్య,ఎ.శృతి ప్రథమ స్థానం సాదించగా, బైరాన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.స్వాతి, పి.సంకీత్, డి.ఆరాధ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో కూటిగల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు కె.నాగరాజు, కె.రాములు, బి.రవికుమార్, పాల్గొన్నారు .

కొండపాక : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే సంబరాలకు గురువారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఎంపిక చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పరీక్ష సంబరాల్లో 7 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కుకునూరు పల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు . కళ్యాణ్, హరిప్రియ, వైశాలి లు , ప్రయివేటు పాఠశాలల విభాగంలో విజయలక్ష్మి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులు కృప, ప్రణీత్ కుమార్, గంగ లు ప్రథమ స్థానంలో నిలిచారు. ఎన్నికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో చెకుముకి సంబరాల్లో పాల్గొంటారని మండల విద్యాధికారి సత్తయ్య తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శాస్త్రీయ వైఖరి కలిగిన సమాజాన్ని తయారు చేసే వ్యక్తులుగా విద్యార్థులు తయారు కావాలని, సైన్స్ ఆవిష్కరణలన్నిటికీ మానవత్వం జోడించబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లకుడారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జానకిరెడ్డి, మంగోల్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శంకర శాస్త్రి, చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్, రామచంద్రం వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నంగునూరు : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించటం అలవర్చుకోవాలని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. గురువారం ఆ పాఠశాలలో చెకుముకి మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్ష ప్రశ్న పత్రాలను రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని చెప్పారు. విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. పరిశీలన శక్తిని పెంచుకోవడం ద్వారా ప్రతి విషయాన్ని ఏమిటి, ఎప్పుడు, ఎందుకు, ఎలా, ఏవిధంగా, ఎవరి చేత అని ప్రశ్నించుకుని సమాధానాల కోసం అన్వేషించాలని సూచించారు. అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. సాంప్రదాయాల ముసుగులో ప్రబలుతున్న మూఢ నమ్మకాలను తొలగించేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ. హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి,తడకంటి రాజు పాల్గొన్నారు

గజ్వేల్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ లో గురువారం నిర్వహించారు. టెస్ట్ ప్రశ్న పత్రాలు గజ్వేల్ మండలం విద్యాధికారి వై .కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. పరీక్షా అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన పాఠశాలలు పిడిచెడు, ఆర్అండ్ఆర్ కాలనీ జిల్లా పరిషత్ పాఠశాల, రెసిడెన్షియల్, ముట్రాజ్ పల్లి, ప్రయివేట్ సెంటు జావీద్ హై స్కూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక నీ అభినందించారు. విద్యార్థులు సైన్స్ పై జిజ్ఞాసను పెంపొందించుకొని కొత్త ఆవిష్కరణలు చేయుటకు కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేట్ ప్రెసిడెంట్ కరీముద్దీన్, జేవీవీ జిల్లా అధ్యక్షులు నర్సింలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలం యుటిఎఫ్ అధ్యక్షులు టి శ్రీనివాస్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బషీరుద్దీన్, జనవిజ్ఞాన వేదిక గజ్వేల్ మండల అధ్యక్షులు టి భాస్కర్ , సైన్స్ ఉపాధ్యాయులు విశ్వేశ్వర్, నీలిమ, మధుసూదన్ రెడ్డి ,అర్జున్ పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మిరుదొడ్డి



వృత్తి విద్య కోర్సులో విద్యార్థులకు మెలుకువలు నేర్పడంతో పాటు అవగాహన కల్పించేందుకు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమానికి విద్యార్థులను తరలించడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అర్చన ప్రియదర్శిని వెల్లడించారు. మిరుదొడ్డి మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ 200 మంది విద్యార్థులను వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో దుబ్బాకలో నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ విజిట్‌కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యలో నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పడతాయని తెలిపారు. ఇలాంటి వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యాన్ని చాటుకోవడం ద్వారా రేపటి వారి జీవితాల్లో ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పనులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురు కానిస్టేబుళ్లుగా నియామకం

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మండలకేంద్రానికి చెందిన కుడికల మల్లేశం మనుమరాళ్లు అల్వ్య, నిహారిక, నిఖిల ముగ్గురు కానిస్టేబుళ్లుగా సెలెక్ట్ అయ్యారు. అక్క, చెల్లెల్లు ముగ్గురు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ ముగ్గురు ఆడపిల్లలు పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఇష్టంతో కష్టపడి చదివి సాధించామని తెలిపారు. ముగ్గురు ఉద్యోగాలు సాధించడంతో వారిని గ్రామస్తులు బంధువులు అభినందనలు తెలిపారు. వారి ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపికైన విద్యార్థి నిఖిల్

నవతెలంగాణ-మిరుదొడ్డి



మండలం అల్వాల కూడలిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నిఖిల్ ఎస్‌జీఎఫ్ అండర్ -14 విభాగంలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రఘునందన్ రావు గురువారం తెలిపారు. ఈ నెల 20న కొండపాకలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఉమ్మడి జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, మధులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

వంటిమామిడి రాజీవ్ రహదారి పక్కన అగ్నిప్రమాదం

నవతెలంగాణ-ములుగు



సిద్దిపేట జిల్లా, ములుగు మండలం వంటిమామిడిలో రాజీవ్ రహదారి పక్కన ఉన్న చెట్లు తగలబడి అగ్నిప్రమాదం జరిగింది. గాలి ఎక్కువ రావడంతో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

కేజీ టు పీజీ విద్యను ఉచితంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యార్థులకు కేజీ టు పీజీ విద్యను ఉచితంగా అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని డీఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు రాగట్ల చందు అన్నారు. మిరుదొడ్డి తహసీల్దార్ హరి కిరణ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సాగునీరు, భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలని అన్నారు. నూతనంగా ఇల్లు నిర్మించుకోవడానికి అర్హులైన వారికి 200 గజాల స్థలాన్ని అందించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై పూలే అంబేద్కర్ సాహు మహారాజ్, కాన్సిరాంల పేర్లు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దీపక్ రాజ్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-తొగుట



బాధిత కుటుంబానికి బియ్యం అందజేశామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయి కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బోయిని కిషన్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాస్తు విద్యుత్ షాక్ గురై అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల కృష్ణ, వెంకట్, చిక్కుడు గోపాల్, ప్రశాంత్, స్వామి, భరెంకల స్వామి, యాదయ్య, బోయినీ భాలరాజ్, చెరుకు నరేష్ రెడ్డి, దూలం నవీన్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేద ప్రజలకు కొండంత భరోసా

నవతెలంగాణ-రాయపోల్ : పేద ప్రజలు సీఎం సహాయనిధి కొండంత భరోసా కల్పిస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. గురువారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామ లబ్ధిదారునికి సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఇందుప్రియాల్ గ్రామంలో తొగుట్లచ్చు బాలపోచయ్య రూ.20,500 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలో చింతమడక గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం చింతమడక గ్రామానికి చెందిన రాము దేని కనకయ్య (44) అప్పుచేసి కొన్ని మేకలను కొని కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తనకు ఉన్న ఎకరం పొలంలో రెండు బోర్లు వేసిన పడలేదు. దానితో అతనికి అప్పులు అయ్యాయి. అతని కూతురు పెళ్లికి ఎదగడంతో తన కూతురు వివాహం చేయడానికి తన దగ్గర డబ్బులు లేవని ఇంట్లో వాళ్ళతో మాట్లాకుంటూ బాధపడేవాడు. మునస్థాపని గురైన కనకయ్య ఇంట్లోనే వెంటిలేటర్‌కి ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడికి ఒక కూతురు ఒక బాబు ఉన్నారు. మృతుడి భార్య రాము దేని భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ఉద్యమ ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి అని బీజేపీ రాష్ట్ర నాయకులు గురువారెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరిట లక్ష కోట్ల అప్పులు చేస్తున్న రేవంత్ రెడ్డి బీజేపీ నాయకులను విమర్శిస్తున్నారని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోసపూరిత హామీలు ఇస్తున్నారని అన్నారు. ఆంధ్ర నాయకుల వైపు ఉండి తెలంగాణ యువకులను బలి తీసుకున్న వ్యక్తిగా సీఎం రేవంత్ రెడ్డికి పేరు ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకున్నారని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, రాములు, నరసింహ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఆపదలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండ

నవతెలంగాణ-రాయపోల్ : పేద ప్రజలకు ఆపద సమయంలో సీఎం ఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని దౌల్తాబాద్ బీజేపీ మండల ఉపాధ్యక్షులు గడ్డ మీద స్వామి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామ లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఇందుప్రియాల్ గ్రామంలో గడ్డమీది నాగలక్ష్మి రూ. 33 వేలు, తుప్పతి బాబు రూ.14,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు అనారోగ్యం గురవుతే వైద్యం చేయించుకోవాలనుకుంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అలాంటిది సీఎంఆర్ఎఫ్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా చికిత్స తీసుకోవచ్చున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహాయం నిధి పథకం ద్వారా లబ్ధి పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ మండల ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు తిరుపతి, గ్రామ అధ్యక్షులు బరకం సత్తయ్య కార్యకర్తలు వీరమ్మ యాదగిరి, వీరమ్మ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్‌లో జూనియర్ సివిల్ జిల్లా కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. అలాగే అడిషనల్ సివిల్ జడ్జి పోస్టు మంజూరైనట్లు ఆయన తెలిపారు. గతంలో డివిజన్ పరిధిలోని ప్రజలు కోర్టు కేసుల నిమిత్తం వివిధ ప్రాంతాల్లోని గజ్వేల్, మెదక్ ,నర్సాపూర్ లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. తూప్రాన్ లో కోర్టు ఏర్పాటుతో తూప్రాన్ డివిజన్ పరిధిలోని ప్రజలకు దూర భారం తగ్గనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణగుప్త,జిన్నా భగవాన్ రెడ్డి,శ్రీశైలం గౌడ్,బాణాపురం రాజు,చింత రవీందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, మత్స్యశాఖ డైరెక్టర్ జిల్లా డైరెక్టర్ గడప దేవేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులపల్లి వెంకటరెడ్డి, బజార్ విశ్వరాజ్,నేత మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం


బెజ్జంకి


నంగునూరు


గజ్వేల్


సిద్దిపేటఅర్బన్

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ముదిరాజ్ సంఘ నాయకులూ ప్రపంచ మత్స్యదినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మండలాధ్యక్షులు అక్కరవేణి పోచయ్య అధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సుమారు 200 ద్విచక్ర వాహనాలతో ముదిరాజులు భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వివక్ష చూపకుండా మండలంలో ఉచిత చేపల పంపిణీ చేపట్టి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. చీలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రావుల రాజు, కొరివి తిరుపతి, ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

నంగునూరు : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో ముదిరాజులు ఘనంగా జెండాను ఆవిష్కరించారు. జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ అంటూ నినాదాలు చేశారు. మత్స్య సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం అధ్యక్షులు గౌరబోయిన సంపత్, నాయకులు కొండిల్ల రాజు, జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించి ముదిరాజుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎన్నో రోజుల నుంచి పోరాడుతున్న బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొప్పరి ఎల్లదాస్ ముదిరాజ్, ధర్మ ముదిరాజ్, రామకృష్ణ, శ్రావణ్, శ్రీకాంత్, వస్తాదుల యాదగిరి, గౌరబోయిన కనకయ్య, కొండిల్ల సాయిలు, రాజు, బాలయ్య, రమేశ్, బాలకిషన్ ముదిరాజు సభ్యులు పాల్గొన్నారు.


తొగుట

తొగుట: మత్స్య సంపదను పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజు కులస్తులందరిపై ఉందని ముదిరాజు మహాసభల మండల అధ్యక్షులు ఉల్లెంగల సాయి కుమార్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బీసీ-డి నుంచి బీసీ-ఎ వర్గీకరణకు మార్చాలని కోరారు. మత్స్య కార్మికులకు చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు వీలుగా రాయితీపై వలలు, ద్విచక్ర, ఫోర్ వీల్స్ వాహనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు బర్రెంకల మల్లేష్, బర్రెంకల స్వామి, చిక్కుడు కరుణాకర్, లచ్చోళ్ళ గణేష్, కాళ్ల సజ్జు, బర్రెంకల శ్రీను, చిక్కు డు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్‌లో గురువారం మత్స్య సహకార సంఘం పల్లెపహాడ్ ఆధ్వర్యంలో మత్స్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం చేప ఆకారంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు చింతకింది కనకయ్య మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, నాగరాజు, చింతకింది శ్రీనివాస్, నాగేష్, మధు, రమేష్,నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటఅర్బన్ : మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలబడి సకాలంలో చేపల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని మత్స్యశాఖ సొసైటీ జిల్లా అధ్యక్షులు తుపాకుల బాల్ రంగం అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో మత్స్యకారుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందజేయాలని, చెరువుల్లో నీటిని వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు నిండుకుండల్లాగా ఉన్నప్పుడు సకాలంలో చేప పిల్లల పంపిణీ చేపట్టాలని అన్నారు. జిల్లా మత్స్యకారులకు తాము అండగా నిలబడతామని తెలిపారు. కార్యక్రమంలో పొన్నాల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, బట్టి రామన్నపల్లి అధ్యక్షులు బాలయ్య, గాంధీ నగర్ అధ్యక్షులు రాజు, సొసైటీ డైరెక్టర్ దుర్గయ్య, మల్లయ్య తన్నీరు నర్సింలు, హరిదాస్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్ర ప్రచారమే జేవీవీ లక్ష్యం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు

నవతెలంగాణ-నంగునూరు



సామాన్య ప్రజానీకంతో పాటు ప్రతి ఒక్కరికి శాస్త్ర ప్రచారం చేయడం ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకొనేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు చెప్పారు. గురువారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ఫలితాలు ప్రతి ఒక్కరికి అందాలంటే అందరూ అక్షరాస్యులు కావాలని చెప్పారు. ఇందులో భాగంగానే జన విజ్ఞాన వేదిక అందరికీ విద్య అందరికీ బాధ్యత అనే నినాదంతో అక్షరాస్యత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించిందని అన్నారు. ప్రజల కోసం..ప్రగతి కోసం.. శాంతి కోసం.. దేశం కోసం..స్వావలంబన కోసం.. పర్యావరణ పరిరక్షణ కోసం విజ్ఞాన శాస్త్రం అనే నినాదంతో జనవిజ్ఞాన వేదిక పని చేస్తున్నదని చెప్పారు. మారుతున్న ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పరిణామం చెందడం సహజమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె.బిక్షపతి, కె.ఉమామహేశ్వరి, సీ హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు పాదయాత్రలో హుస్నాబాద్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలమహానాడు చేపట్టిన వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రలో గురువారం హుస్నాబాద్ మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలంతా చైతన్యంగా ఉండి వారి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి విరుద్ధమని, దీనిపై పునసమీక్షించేందుకు కేంద్రంలో చర్చలు జరిపి మన మాల జాతికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెన్న రాజు, నియోజకవర్గ కన్వీనర్ అరె కిశోర్, మీడియా ఇంచార్జి జాల శ్రీనివాస్, జిల్లా నాయకులు సొల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్లోబల్ ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



గత 10 ఏండ్లు అధికారంలో ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు అందించామనే గ్లోబల్ ప్రచారంను బీఆర్ఎస్ నేతలు మానుకోవాలని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను ఏడాదిలోనే అమలవుతున్నాయని రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలన కొనసాగిస్తుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో వ్యతిరేక భావాలు కలిగే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాటిని మానుకోవాలన్నారు.

విజ్ఞానానికి చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదం

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు చెకుముకి టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ ప్రవీణ్ బాబు అన్నారు. విద్యార్థి దశ నుండే మూఢనమ్మకాలను విశ్వసించకుండా ఉండేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేయడం జరుగుతుందన్నారు. మిరుదొడ్డి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తేదీన సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నేడు మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించడంతోపాటు జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అర్చన, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట



ఆత్మీయులు నాగులపల్లి అమ్మని నర్సింలు కుమార్తె అఖిల కనకరాజు వివాహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం వివాహ వేడుకల్లో పాల్గొని కాంగ్రెస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు మస్కూరి ఆంజనేయులు, నాగులపల్లి బాలయ్య, గంగోళ్ళ వెంకటయ్య, మాజీ వార్డ్ సభ్యులు బెజ్జనబోయిన రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభను పెంచుకోవాలి


రాయపోల్


తొగుట


కోహెడ


తొగుట


నంగునూరు

నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, తార్కిక ఆలోచనలు, పరిశీలన నైపుణ్యాలను పెంచుకుంటూ సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని రాయపోలు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి జన విజ్ఞాన వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం సహకారంతో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు మొదటి దశ పూర్తి చేసుకొని, రెండో దశ మండల స్థాయిలో నిర్వహించాన్నారు. చెకుముకి ప్రశ్న పత్రాలను విడుదల చేసి ప్రతిభా పరీక్షను ప్రారంభించారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. నాన్ రెసిడెన్షియల్ విభాగంలో మొదటి స్థానంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్, రెండవ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంసాగర్, మూడవ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్ నిలిచాయి. రెసిడెన్షియల్ విభాగంలో కేజీబీవీ రాయపోల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, బి. రజిత, కరుణాకర్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

తొగుట: విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను కనపర్చాలని మండలం విద్యాధికారి వై. కృష్ణ సూచించారు. గురువారం మండల స్థాయిలో చెకుముకి ట్యాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ చెకుముకి సంబరాలల్లో మండలం విద్యాధికారి పాల్గొన్నా రు. అనంతరం మండల స్థాయి టెస్టులో ప్రథమ బహుమతి గెలుపొందిన జెడ్పిహెచ్ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కరీముద్దీన్, యూటీఎఫ్ గజ్వేల్ మండలం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బషీరుద్దీన్, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పి. నర్సింలు, జేవీవీ గజ్వేల్ మండలం అధ్యక్షులు టి. భాస్కర్, వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు

ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల: విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని మంచి ప్రతిభను పెంపొందించుకోవాలని మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అన్నారు. గురువారం జనవిజ్ఞాన వేదిక సిద్దిపేట సహకారంతో మండల విద్యాధికారి నర్సయ్య ఆధ్వర్యం మండ ల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పరీక్షలో ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రణయ్, రిత్విక్, సాత్విక, శీర్షిక మొదటి స్థానంలో తొగుట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాక్షిత, ప్రణీత, కార్తీక, వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యార్థులు డి.శ్రీకాంత్, యశ్వంత్, మనోజ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన పాఠశాలల విద్యార్థులకు మేమేంటోలు అందించారు మిగతా విద్యార్థులకు ప్రశంసా సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి సైన్స్ బోధించే ఉపాధ్యాయులు మోహన్, రామచంద్రం, హనుమారెడ్డి, వెంకటేష్, నవీన్, శ్రీని వాస్, రవీందర్ రెడ్డి, స్వర్ణలత, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు..

కోహెడ: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలలో గురువారం కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాలిగాం సాత్విక్, వనపర్తి సాయిసంతోష్, బొడిగె దీక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి పోటీలను మండల విద్యాధికారి పద్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులు, మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కోహెడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుపొందగా, శనిగరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బుడుగు రాజేందర్, కోకన్వీనర్ పోకల నగేష్, ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, రామచంద్రం, రాజశేఖర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నంగునూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో గురువారం నిర్వహించిన చెక్ ముకి విజ్ఞాన ప్రతిభా పరీక్ష విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కల్పించింది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు ఆధ్వర్యంలో నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని 9 ఉన్నత పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు మొదటి బహుమతులను అందుకుని జిల్లా స్థాయి చెక్ ముకి విజ్ఞాన ప్రతిభా పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందించారు. ప్రతిభా పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి,తడకంటి రాజు,పరువెళ్లి రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.